# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 12 | నవంబర్, 2023 | పుటలు 24


## Inside this issue ...


| | |
|---|---|
| 2-3 | సమాజ వార్తవాహిని |
| 4-5 | కీర్తి కిరీటాలు |
| 6 | సంపాదకీయం, ముఖాముఖీ |
| 7 | బహిరంగ వేదిక |
| 7-10 | ఆలంబన క్షేత్రం |
| 11 | తెలంగాణ |
| 12-15 | ఆంధ్ర ప్రదేశ్ |
| 16 | మహారాష్ట్ర |
| 16 | ఛత్తీస్గఢ్ |
| 17 | ఏ.ఐ.పి.ఎస్.కే.ఏ |
| 17-18 | కలం స్నేహితులు |
| 19 | వ్యవస్థాపక సీమ |
| 20 | వివాహ వేదిక |
| 21 | ఆరోగ్యమస్తు |
| 22 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 23 | మన సంపదలు |
| 24 | మీ మాట! |
| 24 | ఐక్యవేదిక కాలమ్ |


## ముందున్న వన భోజనాలు... మరియు మన ఐక్యత!

వన భోజనాలలో బంధువులను కలవాలని ఉత్సాహంగా ఎదురు చూసే సమయం ఇది. ఈ పిక్నిక్ కార్యక్రమాలు నిర్వహించబోతున్న పలు శిష్టకరణ సంఘాల నుంచి లేఖకు వార్తలు అందుతున్నాయి.

1) గంట్యాడ శిష్టకరణసంఘం వారు 19-11-2023 నాడు జరుపుటకు నిర్ణయించినట్టు శ్రీ బెహరా నాగభూషణం గారు తెలిపారు.

2) తుని, పాయకరావుపేట శిష్టకరణ సంఘంవారు 19-11 -2023 నాడు పిక్నిక్ జరుపుటకు నిర్ణయించారు.

3) విశాఖ శిష్టకరణ సేవా సంఘం, కంచరపాలెం వారి పిక్నిక్ 19-11-2023 ఆదివారంనాడు విశాఖపట్నం లో మాధవధార, ఆకాశగంగ శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం దరి తోటలో శ్రీ బలివాడ హరిబాబుగారు మరియు వారి కార్యవర్గం నిర్వహించనున్నారు. అపుడే ఉచిత శిష్టకరణ మెగా వివాహ పరిచయవేదిక కూడా నిర్వహిస్తారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలలో ఉన్న ఆసక్తిగల శిష్టకరణాలు కూడా హాజరవుతారు.

4) తెలంగాణా రాష్ట్ర శిష్టకరణసంఘం వారి ఆధ్వర్యంలో హైదరాబాదు లో 3-12-2023 నాడు నారాయణగూడలో జరుపుటకు నిర్ణయించినట్టు శ్రీ త్రినాధస్వామిగారు తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులూ తీసుకున్నట్టు తెలిపారు.

5) సీతమ్మధార శిష్టకరణసంఘం వారి పిక్నిక్ 3-12-2023 ఆదివారంనాడు విశాఖపట్నంలో నిర్వహించుటకు వారి కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

6) విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం 3-12-2023 ఆదివారం నాడు నెల్లిమర్ల మార్గంలో సారిపల్లి సమీపంలోని శ్రీ ABK రమేష్ (BSNL) తోటలో నిర్వహించనున్నారు.

7) హైదరాబాదు శిష్టకరణ సంక్షేమ సంఘం వారు 10-12-2023 ఆదివారం నాడు హైదరాబాదులో బి.హేచ్.ఈ.ఎల్ యూనియన్ గార్డెన్ లో నిర్వహించనున్నారు.

కొన్నిసార్లు, ఒకే నగరం/పట్టణంలో వేర్వేరు కార్యక్రమాలకు ఆహ్వానాలు వచ్చినప్పుడు కొందరు అయోమయంలో పడతారు. ఇది కుల బంధువులందరికీ ఒకే కార్యక్రమంగా ఉండాలి కదా? వేర్వేరుగా ఎందుకు? అదే మరి బహిరంగ రహస్యం, నాయకత్వ స్థాయిలో మన ఐక్యత ప్రశ్నార్థకం!

మీ ఊర్లో జరిగే ప్రతి పిక్నిక్ కు మీరు హాజరుకావాలని లేఖ విజ్ఞప్తి. మన బంధువులందరితో కలిసే అవకాశం కలుగుతుంది. కానీ, "వాళ్ళ కార్యక్రమానికి ఎందుకు వెళ్లారు?" అని ప్రశ్నించే వాళ్ళుంటారు జాగ్రత్త. మా వంటి సామాన్యులకు, నాయకుల వ్యక్తిగత విభేదాలు వర్తించవని ప్రశాంతంగా స్పందించండి. అందరం ఒక సమాజంగా సంఘీభావం తెలిపేందుకే ఉన్నాము. ఆ ఇతర కార్యక్రమానికి మీరు ఎందుకు హాజరు కావడం లేదని ఎదురు ప్రశ్నించండి.

మన ఐక్యత లోపం లేదని రుజువు చేయడానికి కార్తీక మాసం ఒక గొప్ప అవకాశం. అదే చూపిద్దాం.

*- శేఖరమంత్రి నరహరి నాథ్, వ్యవస్థాపక ప్రచురణకర్త, లేఖ (జె.వి.చంద్రబాబు, చీఫ్ ఎడిటర్ సూచనలతో)*

## A Few Disclaimers

This newsletter is published by Sistakaranam Ikya Vedika digital team, a voluntary group from the Sistakaranam Community. Being published by a voluntary group, it has no affiliation to any other association and, in fact, attempts to bring you updates from all associations & groups of our community.

One aspect about this newsletter, which we are still figuring out, is the statutory need for registering it. Our initial assessment is that this newsletter may not need any registration, mainly due to 4 reasons: (1) It's a digital magazine, for which currently no government regulations exist, (2) It's not a printed magazine, which requires approval of RNI (Registrar of Newspapers for India) , (3) It's not a commercial venture, but a collaborative voluntary effort from members of our community and (4) It's for private circulation only, meaning that it is meant only for members of the Sistakaranam community. However, we are open for advice in this matter, and reiterate that we shall abide by any statutory requirements, once the same is clear.

As for the content in the newsletter, including advertisements, it is all sourced either through contributions from members of the community, or from resources that are in the public domain, including news media and social media (such as Facebook & WhatsApp), without any financial consideration to anyone. If you have any reservations about the content, please reach out to Ikya Vedika digital team (details in the last page).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## గాంధీ జయంతి ఉత్సవాలలో శిష్టకరణాలు



1) గార మండలం ఆదవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. భోగిల ఉమామహేశ్వరరావు (ఉమాకవి) గాంధీ వేషధారణ వేసి పలువురుని ఆకర్షించారు. ఆ పాఠశాల నుంచి పదిమంది విద్యార్థులు కూడా గాంధీ వేషధారణ వేశారు. వారికి మెమెంటోఇచ్చి సత్కరించారు. పాఠశాల విద్యార్థులలో స్ఫూర్తి కలిగించే విధంగా బోధించడం పట్ల పలువురు అభినందించారు.



2. విశాఖపట్నం గాజువాక దరి గాంధీనగర్ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సన్మానసభలో సత్కారం అందుకున్న మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ పి.వి.టి రమణారావు (విశాఖపట్నం జిల్లా శిష్టకరణం సంఘం గౌరవ అధ్యక్షులు మరియు గాంధీనగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యొక్క ప్రధానకార్యదర్శి) మరియు శ్రీ రాజాం మన్మథరావు.



3. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ శ్రీ సన్ మూర్తి, మహాత్ముడి 154వ జయంతిన పురస్కరించుకొని అల్లిపురం లో గల బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 'బాపూజీ కలలుగన్న స్వరాజ్యం సాధించే సమరం లో అమరజ్యోతులై వెలిగే ధ్రువ తారలుల కన్నది ఈ దేశం..' అనే పాట వింటుంటే మనలో జాతి పట్ల గౌరవం అభిమానం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి పూజించారు.



4) ఇటీవలె 17-09-2023 తేదీన ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, ఖుర్దా రోడ్ వారు వ్యాసరచన పోటీలును పలాస, ఖుర్దా, కటక్, భద్రక్, మరియు అంగుల్ సెంట్రల్ లలో డివిజన్ స్థాయిలో పోటీలను రెండు అంశాలు పై నిర్వహించగా, తేదీ 2-10-23 గాంధీ జయంతి రోజున ఫలితాలు వెలువరించన వివరాలు ప్రకారం, రెండు అంశాలలో కూడా స్వామివారి దివ్య అనుగ్రహముతో డివిజన్ స్థాయిలో శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణాపురము విద్యార్థులు 10వ తరగతి చదువుతున్న రఘుపాత్రుని సాయి కార్తీక్, చంద్రయాన్-3 అను అంశం పైన, మరియు 6వ తరగతి చదువుతున్న రఘుపాత్రుని సాయి లిఖిత, ఔట్ డోర్ గేమ్స్ అను అంశము పై ప్రథమ స్థానము కైవసం చేసుకున్నారు.

5) గాజువాక శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాజువాక లయన్స్ క్లబ్ హాల్లో మన జాతిపిత మహాత్మ గాంధీ గారి జన్మదిన వేడుకలు అత్యంత ఆహ్లాదకర వాతావరణం లో జరిగినవి. మొదట గాంధీ గారి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించిన పిదప సంఘ పెద్దలు గాంధీ గారి ఆశయాలు, సిద్ధాంతాలు గురించి, ఆయన స్వతంత్ర సిద్ధికొరకు చేసిన శాంతియుత పోరాటం గురించి వివరించటం జరిగింది. ఈ సందర్భంగా పేదలకు పండ్లు, స్వీట్స్ పంచడం జరిగింది. గాంధీ గారి ఆశయాలు నెరవేర్చే విధంగా అందరం కృషి చేద్దామని సభ్యులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు బలివాడ సత్యారావు, బానంగి తిరుపతి రావు, మరియు కమిటీ సభ్యులు శ్రీయుతులు కరకవలస గౌరీ ప్రసాదరావు, డబ్బీరు హరి, నాగుమంత్రి వెంకటేశ్వరరావు, లకనాపురం ఉమా, డబ్బీరు శ్రీకాంత్, ఎం.ఎస్ ప్రసాద్, కరకవలస ప్రసాద్, పొట్నూరు ఫణీంద్ర, గర్నామ్ విజయలక్ష్మి, జి. జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



6) శ్రీదేవి విజ్ఞాన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కీర్తి పట్నాయక్, గాంధీ జయంతి సందర్భంగా విజయనగరం జిల్లా జామి మండలంలో జాగరం గ్రామం లో మాతృభూమి సేవ సంస్థ వారు ఏర్పాటుచేసిన గాంధిజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు . ఈ కార్యక్రమానికి మాతృభూమి సేవ సంస్థ అధ్యక్షులు శ్రీ ఇప్పలవలస గోపాలరావు ఆహ్వానం మేరకు వెళ్లడం జరిగింది. తన నిస్వార్థ సేవలను గుర్తించి శ్రీ జె.డి లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానం చేసి మెమెంటో అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇతర విశిష్ట అతిథులు లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బీశెట్టి బాబ్జిగారు, శ్రీ భారతానందాస్వామిజీ గారు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షులు శ్రీ జె ఈశ్వరప్రసాద్ గారు, గ్రామ పెద్దలు, పాల్గొనడం జరిగింది.



7) నెల్లూరు జిల్లాలో ఉన్న పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో అక్టోబరు 2 న గాంధీ జయంతి సభలో గౌరవ అతిథిగా పాల్గొన్న శేఖరమంత్రి ప్రభాకర్.



## శిష్టకరణ జాతి గీతం పోటీ లోని గీతాలు వెబ్ సైట్ లో

శిష్టకరణ జాతిగీతం పోటీ లో విజేతలతో పాటుగా పాల్గొన్నవారందరి కవిత/గీతం/గేయం/పాటలను పిడియఫ్ రూపంలో 33) పేజీలతో (పొందుపరచడం జరిగినది .పాల్గొని జయప్రదం చేసినందుకు అందరికి ధన్యవాదాలు.

ఇది శిష్టకరణం ఐక్యవేదిక వెబ్ సైట్ లోని కమ్యూనిటీ లిటరేచర్ పేజీలో పొందు పరచబడినది.

*పోలుమహంతి ఉమామహేశ్వరరావు, సాహితీవేత్త, శ్రీకాకుళం*

*విశాఖపట్నం , లక్ష్మణరావు సదాశివుని*

# సమాజ వార్తవాహిని

## శిష్టకరణం బ్యాంకర్స్ మరియు రిటైర్డు బ్యాంకర్స్ వాట్సాప్ గ్రూపు

సాంప్రదాయకంగా, మన శిష్టకరణం సంఘం ప్రాథమికంగా గ్రామ కరణాలు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు మొదలైన వృత్తులలో ఉండేవారు. మారుతున్న కాలం మరియు పెరుగుతున్న అవకాశాలతో, మన కమ్యూనిటీ భౌగోళిక స్థాన చలనం తో పాటు నిర్వాహకులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, వైద్యులు, ఆర్కిటెక్ట్‌లు, సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు, IT నిపుణులు, చలనచిత్రాలు/సంగీతం మరియు నృత్యంలో కళాకారులు, రచయితలు, జర్నలిస్టులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, వ్యవస్థాపకులు / వ్యాపారవేత్తలు వంటి ఇతర విభిన్న సేవలు లేదా వ్యాపార పరిశ్రమలకు వలస వచ్చారు.

ఆసక్తికరంగా, మన జనాభా మరియు మన కమ్యూనిటీ సభ్యులు నిమగ్నమై ఉన్న వివిధ వృత్తులు మరియు వారి స్థానాల గురించి మనకు ఖచ్చితమైన హెడ్ కౌంట్ లేదు. మనలో చాలా మంది బ్యాంకర్లుగా పనిచేస్తున్నారని అందరికీ తెలిసినప్పటికీ, మేము వారిపై ప్రామాణికమైన డేటాను సేకరించలేము. సెప్టెంబరు 24, 2023న మా సీనియర్ నాయకుడు మరియు మాజీ బ్యాంకర్, విశాఖపట్నం, APకి చెందిన శ్రీ సదాశివుని లక్ష్మణరావు మా సంఘంలో సేవలందిస్తున్న మరియు రిటైర్డ్ బ్యాంకర్ల కోసం ప్రత్యేకంగా WhatsApp గ్రూప్‌ను ప్రారంభించారు మరియు తెలిసిన సభ్యులకు ఆహ్వానాలు పంపారు.

ఈ గ్రూపు ప్రత్యేకంగా శిష్టకరణం బ్యాంకర్స్ మరియు రిటైర్డు బ్యాంకర్స్ కోసమే ప్రారంభించారు. సభ్యులందరూ పరస్పరం వారి వృత్తిలో అనుభవాలను పంచుకుంటూ, జూనియర్ లకు సీనియర్ల సహాయసహకారాలందించే ధ్యేయంతో ప్రారంభించబడినది. వారి వృత్తిలో వ్యాపార లక్ష్యాలను అందుకోవడం, మార్కెటింగు మెళకువలు నేర్చుకోవడం చేస్తూ కెరీర్ లో అత్యుత్తమ స్థానానికి చేరుకోవడమే ఈ గ్రూపు లక్ష్యం. ఇందులో వృత్తిపరమైన సాంకేతికపరమైన పోస్టులే అనుమతించబడతాయి. మతం, రాజకీయం, మామూలు గుడ్ మార్నింగు, గుడ్ నైట్ మెసేజ్ లూ నిషిద్ధం. ఈ గ్రూపులో అందరూ బ్యాంకర్సే ఉంటారు. ఈ గ్రూపులో చేరడానికి ఆసక్తిగల శిష్టకరణం బ్యాంకర్స్ తమ 1) పూర్తిపేరు ఇంటిపేరుతో సహా 2) మొబైల్ నెంబరు 3) డిజిగ్నేషన్ 4) బ్యాంకుపేరు మరియు 5) ఊరు తెలుపుతూ అడ్మిన్లెవరికైనా వ్యక్తిగతంగా వాట్సాప్ రిక్వెస్టు పంపించాలి. వెంటనే యాడ్ చేయడం జరుగుతుంది. గ్రూపులింకు పబ్లిక్ గా షేర్ చేయబడదు. నలుగురు అడ్మిన్ల వాట్సాప్ నెంబర్లు:

1) శ్రీ చౌదరిప్రసాద్ (బెంగళూరు 9482549472)

2) శ్రీ సదాశివుని లక్ష్మణరావు (విశాఖపట్నం 9247783307)

3) శ్రీ కస్సా మురలీధర్ (విజయనగరం 8978242184) మరియు

4) శ్రీ కాశిమహంతి విజయకుమార్ ,(విజయనగరం 9100698134).

ఈ గ్రూపు లో చేరడానికి దేశంనలుమూలలనుండి మన శిష్టకరణం బ్యాంకర్స్ ఆసక్తికనపరిచారు. దరిమిలా 22-10-2023 నాటికి 152 మంది సభ్యులుగా చేరారు. చాలామంది చేరడానికి ఉత్సుకతతో ఉన్నారు. వివరాలందించిన 144 మంది సభ్యులలో 74 మంది రిటైర్డు బ్యాంకర్స్ అయితే 70 మంది సర్వీసులో ఉన్న బ్యాంకర్స్. వీరిలో ఏడుగురు మహిళా బ్యాంకర్స్ ఉన్నారు. సభ్యులలో 25 వివిధ బ్యాంకులు ప్రభుత్వరంగ/ప్రైవేటు రంగ బ్యాంకులు/గ్రామీణ బ్యాంకులు/కోపరేటివ్ బ్యాంకులు/ విదేశీ బ్యాంకులు/ డెవలప్మెంటు బ్యాంకులైన ఐడిబిఐ/సిడ్బి/నబార్డు లనుండి ఉన్నారు. ఆర్ బి ఐ నుండి కూడా ఉండడం విశేషం. అలాగే డివారా కే.జి.యఫ్.సి యన్.బి.యఫ్.సి నుండి మరియు ఎ.యమ్.యమ్.ఎ కోపరేటివ్ సొసైటీ నుండి ఉన్నారు.

57 మంది సభ్యులతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 21 మంది ఏపి జివిబి నుండి, 20 మంది యూబిఐ (ఆంధ్రాబ్యాంకుతో కలిపి) మరియు ఇతర బ్యాంకులనుండి ఉన్నారు. వివిధ హోదాలలో ఆఫీస్ అసిస్టెంటు, కేషియర్, క్లర్కు, అసిస్టెంట్ మేనేజరు, డిప్యూటీ మేనేజరు, మేనేజరు, సీనియర్ మేనేజరు, ఛీఫ్ మేనేజరు, ఏజియమ్, డిజియమ్, జియమ్, సిజియమ్ హోదాలలో ఉన్నారు. ఇంకను ఈడీ, యండీ, డియమ్ డి , సియిఓ పదవుల్లో ఉన్నవారు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. వీరు జనరల్ బ్యాంకింగ్, రూరల్ బ్యాంకింగు, క్రెడిట్ మేనేజ్ మెంటు, ఐటి, లీగల్, ట్రైనింగు, ఆడిట్ లలో సేవలందిస్తున్నారు. కొంతమంది రిటైరయిన తరవాత విద్యాసంస్థలలో కన్సల్టెంట్ లుగా మరియు న్యాయవాద వృత్తి చేస్తున్నారు.

ఈ గ్రూపు సభ్యుల పరస్పర పరిచయాలకోసం రెండుసార్లు 8-10-2023 మరియు 15-10-2023 లలో ఒక గంట సమయం గూగుల్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. సభ్యులలో వివిధ ఇంటిపేర్లు సదాశివుని, బలివాడ, డబ్బీరు, బెహరా, పక్కి, వాండ్రంగి, కుప్పిలి, కొండవలస, చౌదరి మొదలైనవి గలవారున్నారు. వివిధ ప్రాంతాలు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, హైదరాబాదు, బెంగళూరు, చెన్నై, గ్వాలియర్, భోపాల్, న్యూఢిల్లీ, నాగ్ పూర్, భువనేశ్వర్, పుదుచ్చేరి, పూనే, ముంబయి మొ. ప్రదేశాలలో ఉన్నారు.

వృత్తిపరమైన విషయాలు, నిపుణుల ప్రసంగాలు, ప్రమోషన్ పరీక్షలకు పనికివచ్చే మెటీరియల్, లీగల్ విషయాలు, పెన్షన్ విషయాలు, వ్యక్తిగత మేట్రిమోనియల్ విషయాలు, టు లెట్ ఫ్లాట్ లవివరాలు, హెల్త్ ఇన్సురెన్స్, జీతాల పెరుగుదల చర్చల వివరాలు లాంటి విషయాలన్నిటి మీద సభ్యుల మధ్య చురుకుగా సమాచార మార్పిడి జరుగుతోందీ గ్రూపులో.

బ్యాంకింగు విషయాలు మన శిష్టకరణాల మధ్యలో చర్చించుకోవడం, తెలియని విషయాలు తెలుసుకోవడం, లేటెస్టు డెవలప్మెంట్స్ తెలుసుకోవడం జరుగుతున్న ఈ గ్రూపు భవిష్యత్తులో ఉత్తమమైన ఉపయోగకరమైన గ్రూపుగా మారుతుందనడంలో సందేహంలేదు. మరింత గొప్పగా నడవాలని ఆకాంక్షిస్తున్నాము.

(వ్యాసకర్త: డా.చౌదరిప్రసాద్ గారు, అడ్మిన్, శిష్టకరణంబ్యాంకర్స్ అండ్ రిటైర్డు బ్యాంకర్స్ వాట్సాప్ గ్రూపు)

## ఏ.పి ప్రభుత్వ కీలక కులగణన నిర్ణయం

శిష్టకరణ బంధువులందరికీ హృదయపూర్వక నమస్సుమాంజలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయాలని సంకల్పించింది ఇది నిజంగా శుభ సూచికం మన శిష్టకరణ సామాజిక వర్గం లో ఎంత జనాభా ఉన్నారో తెలుస్తుంది ఇది మన సామాజిక వర్గానికి ప్రభుత్వం అందించాల్సి సంక్షేమ పథకాలకు అదే విధంగా మనం ప్రభుత్వానికి అడగాల్సినవి రాజకీయ పార్టీలవారీ పదవులు పొందడానికి చాలా ఉపయోగపడతాయి.

నవంబర్ 15 నుండి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియలో అందరూ పాల్గొని పూర్తి వివరాలు అందించాలి మరీ ముఖ్యంగా మన సామాజిక వర్గం పేరు శిష్టకరణం ఇది ఖచ్చితంగా ఇలాగే నమోదు చేయించాలి. మనలో చాలమంది ఇప్పటికీ మీ కులం పేరు ఏమిటి అనగానే పట్నాయిక్ అనో కరణాలం అనో శిష్టి కరణాలం అనో చిట్టి కరణాలం అనో ప్రాంతాల వారి చెప్పుంటారు.

అలా కాకుండా స్పష్టంగా శిష్టకరణం అని నమోదు చేయించాలి.

ఈ విషయంలో కుటుంబాలకు అతి సన్నిహితంగా ఉండే బ్రాంచీల అధ్యక్ష కార్యదర్శి మరియు కార్యవర్గాలు చొరవతీసుకొని సంపూర్ణ నమోదుకు ప్రయత్నించాలని మనవి.

*గొడబ గౌరీ ప్రభాకర్ దాస్*

*అధ్యక్షులు,*

*విశాఖపట్నం జిల్లా శిష్టకరణం అసోసియేషన్*

# కీర్తి కిరీటాలు

## క్రికెట్ స్టేడియంలో ప్రసాద్‌ది కీలక పాత్ర

శ్రీ కెకెఎస్ ప్రసాద్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నారని వినడానికి చాలా ఆనందంగా ఉంది. PMP సర్టిఫైడ్ ప్రొఫెషనల్‌గా, అతను తప్పనిసరిగా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సూత్రాలు మరియు అభ్యాసాలపై మంచి అవగాహన కలిగి ఉండాలి. ఖర్చు, నాణ్యత మరియు సమయం వంటి ముఖ్య అంశాలను దృష్టిలో ఉంచుకుని శిథు పునర్నిర్మాణాలు మరియు కొత్త నిర్మాణ ప్రాజెక్టులలో అతను కీలక పాత్ర పోషించాడని వినడం మంచి విషయం.

## చి. లక్ష్మి లాస్య కచేరి

12-10-2023 గురువారం న రుషికొండ శ్రీ వేంటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ప్రోగ్రామ్ లో శ్రీ మణిపాత్రుని సత్య నారాయణ, గాజువాక వారి కుతూరు చి. లక్ష్మి లాస్య మరియు తన స్నేహతురాలు చి. మధుమిత ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు. వీరికి అభినందనలు.



## శ్రీ సత్య పరసాద్ కు సత్కారం





చోడవరం పట్టణంలో అనకాపల్లి జిల్లా మేధావి వర్గం, సామాజిక సేవాసంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు, సేవా కార్యకర్తలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించి నిర్వహించిన మన శిష్టకరణం ప్రముఖులు, విశ్వసమాఖ్య, విశాఖజిల్లా యన్.జి.ఓ ల అధ్యక్షులు, థింసా సంస్థ వ్యవస్థాపకులు మరియు ఆర్క్ (ORRC- ORGANISATION FOR RURAL RECONSTRUCTION) అధ్యక్షులు అయిన శ్రీ డబ్బీరు సత్యప్రసాద్ గారు. ఈ కార్యక్రమంలో పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు, భైరా ఫౌండేషన్ అధ్యక్షులు దిలీప్ చక్రవర్తి, మాడుగుల మొదకొండమ్మ తల్లి దేవాలయ ఛైర్మన్ పి.అప్పల రాజు గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో ఆదివాసీల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న శ్రీ డబ్బీరు సత్యప్రసాద్ గారిని ముఖ్య అతిథుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.

## సాయన్నగారి కోనసీమ వంటకాలు



శ్రీకాకుళం పట్టణంలో చక్కని రుచికరమైన బిర్యానీ మరియు ఇతర ఐటెమ్స్ కోసం ఎంతగానో ఎదురుచూసిన భోజనప్రియుల కోరిక మేరకు ప్రారంభించ బడుతున్నది. మన శిష్టకరణ వ్యాపారవేత్త, మానవతావాది అయిన శ్రీ బొద్దుమహంతి సాయికుమార్, సాయి కేటరింగ్ వ్యవస్థాపకులు కొత్తగా ప్రారంభించిన సాయన్నగారి కోనసీమ వంటకాలు (అదరహో దేశీ ధమ్ బిర్యానీ) భోజన హోటల్ దినదినప్రవర్ధమానమై అందరినీ కొత్తరుచులతో అలరించాలని కోరుకుంటున్నాము.

## ఉత్తమ జర్నలిస్టుగా శ్రీ షణ్ముఖరావు



28-10-2023 నాడు విజయవాడలో జరిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వారి 139వ జాతీయ సమావేశ కార్యక్రమం లో నేషనల్ ప్రెసిడెంట్ న్యూఢిల్లీ శ్రీ అవదేశ్ భార్గవ్ చేతులు మీదుగా ఉత్తమ జర్నలిస్టుగా మన శిష్టకరణం ప్రముఖ జర్నలిస్టు, ప్రజావర్గం పత్రిక వ్యవస్థాపక సంపాదకులు, శ్రీకాకుళం వాస్తవ్యులయిన శ్రీ బెహరా షణ్ముఖరావు గారికి ప్రశంసాపత్రం, మెమెంటో అందజేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగినది. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## కీనోట్ స్పీకర్ గా తిరుచిలో డా. భీమారావు



ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా, తిరుచునాపల్లి వారు ఓల్డ్ ఫౌండర్స్ డే సందర్భంగా 17 అక్టోబర్ న శ్రీ రఘుపాత్రుని భీమారావు గారిని కీనోట్ స్పీకర్ గా ఆహ్వానించారు.

## డా. సుధాకర్ ప్రశంసనీయ సేవ

డాక్టర్ సుధాకర్ పట్నాయక్ భీమిలి లో డాక్టర్ సుధాకర్ గా మంచి పేరు సంపాదించారు ఆయన భీమిలిలో పనిచేసినపుడు భీమిలి శిష్ట కరణం సంఘం కి అనేక సేవలు అందించారు,ఆ తర్వాత సుధాకర్ డాక్టర్ గారు, విశాఖపట్నం వెళ్ళిన తర్వాత, భీమిలిలో సంఘ సేవలు నిలిచిపోయాయి. 4D డెంటల్ క్లినిక్ 10 వ వార్షికోత్సవం సందర్భంగా మన సుధాకర్ పట్నాయక్ గారికి విశాఖపట్నంలో వైద్య రంగంలో సేవలు అందించి, అందరి ఆదరాభిమానాలు పొందినందుకు అభినందనలు.





## పీ.ఎస్.హెచ్.ఎం.ఏ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీ ధనుంజయరావు



ఇటీవల విజయవాడలో జరిగిన ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ (పి.ఎస్.హెచ్.ఎం.ఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం మన శిష్టకరణం సభ్యుడు, హెచ్.ఎం, ఎం.పీ.పీ స్కూల్, మత్స్యలేశం శ్రీ బలివాడ ధనుంజయరావు గారికి అభినందనలు తెలుపుదాం.

## ఆనంద్ భవన్ ప్రారంభించిన శ్రీనివాస్ పట్నాయక్




విజయనగరం పట్టణంలో గంటస్తంభం ఎదురుగా వెజ్ మరియు నాన్ వెజ్ మరియు బిర్యానీ పులావ్ స్పెషల్స్ తో రుచికరమైన ఆంధ్రాభోజనం లభించే ఆనంద్ భవన్ ఏ.సి హోటల్ 25-10-2023 బుధవారంనాడు ఉదయం 9గం.లకు ప్రారంభం. మన శిష్టకరణాల వ్యాపారవేత్త శ్రీ శ్రీనివాస్ పట్నాయక్ చక్కని హోటల్ ను కొత్తగా ప్రారంభిస్తున్నారు. కేటరింగ్ కూడా గలదు.

# కీర్తి కిరీటాలు

## జాతీయ స్థాయి క్విజ్ పోటీలలో చి. సాయిచందన కి బహుమతి



Stratascm వారు నిర్వహించిన జాతీయస్థాయి ఇండిపెండెన్స్ డే క్విజ్ పోటీలలో గంగరేగువలసకు చెందిన శ్రీ పోలాకి అప్పారావు మనవరాలు, చి. సాయిచందన విజేతగా నిలిచి బహుమతి నందుకున్నారు. వీరికి అభినందనలు.

## అల్లెనా కరాటే కిడ్స్

ఇటీవల విశాఖపట్నంలో జరిగి 2023 సౌత్ ఇండియా లెవెల్ పోటీల్లో శ్రీ గంటా కనకరావు మెమోరియల్ ఇన్విటేషనల్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో విశాఖపట్నంలోని చినముషిడివాడకు చెందిన చి అల్లెనా జ్యోత్స్న మరియు శ్రీ అల్లెనా ప్రశాంత్ మరియు శ్రీమతి అల్లెనా భార్గవిల కుమార్తె, చి అల్లెనా గగన్ ఆదిత్య వరుసగా రజత పతకం మరియు బంగారు పతకాన్ని గెలుచుకున్నారు.




## మాస పత్రిక ముఖచిత్రం డిజైన్

సెప్టెంబర్-2023 తపస్వి కళింగ అంతర్జాల తెలుగు మాస పత్రిక ముఖచిత్రం డిజైన్ చేసినవారు కృష్ణప్రసాద్ పట్నాయిక్ రఘుపాత్రుని.




## మామ మశ్చీం ద్ర చలన చిత్ర దర్శకుడు గా హర్షవర్ధన

మామ మచ్చింద్ర మూవీని శ్రీ మండవకురిటి హర్షవర్ధన్ పట్నాయక్ దర్శకత్వంలో నిర్మించారు. 'లేఖ' శుభాకాంక్షలతో ఈ విషయం మన శిష్టకరణ బంధుమిత్రులలో వ్యాప్తి చేయడానికి మద్దతును తెలుపుతుంది.




## శ్రీ దేవీప్రసాద్ నిర్మాతగా "సగిలేటి కథ"

శిష్టకరణం సినీనిర్మాత అయిన శ్రీ బలివాడ దేవీప్రసాద్ (నిర్మాతగా తీసిన తెలుగు సినిమా, చక్కని కథతో ప్రేక్షకులను అలరించేవిధంగా తీసినది 'సగిలేటి కథ' 13-10-2023 నాడు విడుదల అయ్యింది.




తప్పక మన శిష్టకరణాలందరూ చూసి వారిని ప్రోత్సహించి ఇంకా మంచిసినిమాలు తీసేట్టు చేయాలని కోరుకుంటున్నాము. వీరికి అభినందనలు.

## రాధమ్మకూతురు టెలి సీరియల్ లో లాయర్ గా శ్రీ బాసంగి



జీ తెలుగు ఛానెల్ లో సాయంత్రం 6 గం.కు ప్రతిరోజు (ఆదివారం తప్ప) వస్తున్న పాపులర్ సీరియల్ రాధమ్మ కూతురు లో గత మార్చి 2022 నుండి ఒక చక్కని లాయర్ పాత్రలో నటించి మెప్పిస్తున్నారు మన శిష్టకరణం ప్రముఖ లిరిక్స్ రచయిత మరియు కారెక్టరు నటులు అయిన హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ బాసంగి సురేష్ గారు. వీరు మన కలం స్నేహితులు కళావేదిక వాట్సాప్ గ్రూపులో కూడా సభ్యులుగా ఉన్నారు.

## అంతర్జాతీయ చిత్రలేఖన పోటీలలో ముద్దాడ విద్యార్థుల ప్రతిభ

అంతర్జాతీయ చిత్రలేఖన పోటీలలో ముద్దాడ విద్యార్థుల ప్రతిభ హైదరాబాద్ కు చెందిన కాసుల చిత్రకళ అకాడమీ డైరెక్టర్ కాసుల పద్మావతి జులై నెలలో అంతర్జాతీయ చిత్రకళ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముద్దాడ నాలుగు ఐదు తరగతి 17 మంది విద్యార్థులకు ఒక రజిత పథకము, ఐదు కాంశ పథకములు తో పాటు 10 ఉత్తమ ప్రతిభ ప్రశంసా పత్రాలను సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు మనీపాత్రుని నాగేశ్వరరావు తెలియజేశారు.



## ఈడియే ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సత్కారం

ఆంధ్రా యూనివర్సిటీ టి యల్ యన్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఒక కార్యక్రమంలో స్పందన ఈడియే ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, నారాయణ ఐఐటి జెఇఇ అకాడెమీ మేథ్స్ ఫేకల్టీ గా పనిచేస్తున్న శ్రీ బి కె శేఖర్ ని వారి సేవలను గుర్తించి మెమెంటో, ప్రశసాపత్రం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం. ఇదివరలో వీరు శ్రీదేవి విజ్ఞాన జ్యోతిపరిష్కార్ ఛారిటబుల్ ట్రస్టు వారి సత్కారాన్ని 2020 లో అందుకున్నారు. అలాగే 2021 లో కూర్మన్నపాలెం శిష్టకరణ సంఘం వారినుంచి సత్కారాన్నందుకున్నారు.



# సంపాదకీయం

## మనది సచేతన సమాజం

సమస్త శిష్టకరణ జన బంధువులకు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఈ నెల ఆవలోకనము లో కమ్యూనిటీ కార్యక్రమాలు ఎక్కువగా కార్తీక సమారాధన వన భోజనాలు , ఆత్మీయ సమ్మేళనాలు గురించి చర్చించుకోవడం జరిగింది. ఒక విధంగా నవంబర్ డిసెంబర్ నెలలో వచ్చే ఈ సమ్మేళనాలు అందరిని కలపడానికి చాలా బాగా పనికి వస్తాయి. కాబట్టి వారి వారి ఏరియాల్లో లేదా పక్క సంఘాలలో కూడా వెళ్లి అందరిని కలిసి మనకు తోచినంత సహాయం చేసి, పాల్గొంటే ఇంకా బాంధవ్యాలు బలపడతాయి. ఇది ఒక కుల సమీకరణ కోసం లోకల్ లో మన బలం నిరూపించుకోవడం కోసం చేసే ప్రయత్నం. ఇవన్ని పక్క కులాల వారు, లోకల్ రాజకీయ నాయకులు తప్పక గమనిస్తారు. ఎవరికు వారు, వారి ప్రాంతాలలోని సమ్మేళనంలో మిస్ కాకుండా హాజరయ్యి మన ఐక్యత ను చాటి కుల బలోపవీతం చేస్తారని 'లేఖ' ఆశిస్తుంది.

ఈనెల కూడా లేఖ అవలంబన క్షేత్రము (సపోర్ట్ ఆరేన) వివిధ సహాయ కార్యక్రమాలు, వితరణల తో నిండి పోయినది. దాదాపు, మాకు వచ్చినంత వరకు 18 కంటెంట్స్ వరకు మన వారి దయార్ద్ర హృదయాన్ని చాటుకున్నారు.

న్యూస్ మేకర్స్ లో కూడా పలువురి పై చాలా ఎక్కువ కంటెంట్స్ వచ్చాయి. అందరు చదివి వారికి అభినందనలు తెలియజేయగలరు.

ఆఖరిగా ఒక విన్నపం. మనవాళ్లలో మీకు తెలిసిన వారు ఎవరైనా ఏమైనా సాధిస్తే లేక సేవ చేస్తే మాకు వివరాలు తెలుపగలరు. అది ప్రపంచవ్యాప్తంగా మనవారికి చేరేటట్లు లేఖ చేస్తుంది. కావలసిన ఫోన్ నెంబర్స్, ఈమెయిల్ అడ్రస్ ఈ లేఖ ఆఖరి పేజీలో ఉన్నాయి గమనించగలరు.

"సర్వ శిష్టకరణ జనబంధు సుఖినోభవంతు"

**"సర్వ శిష్టకరణ జనబంధు సుఖినోభవంతు"**

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*
*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## చైతన్యవంతమైన మహిళ



అసలు పరిచయం అక్కర్లేని ఓ మహిళను ఇప్పుడు లేఖ మీ ముందు ఉంచుతుంది. ఆమె రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ సమావేశాలు, సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. శిష్టకరణం సమావేశాలు, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడంలో ఆమె ఎప్పుడూ తప్పరు. ఓబీసీ హోదా సాధించడానికి ఆమె చేసిన పోరాటం మహిళా శక్తి ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ఆమె వ్యక్తిత్వం, కార్యాచరణలో చురుకుదనం ఆమెను దూరం నుంచి గుర్తిస్తాయి. ఈపాటికి విశాఖపట్నానికి చెందిన శ్రీమతి కూరాడ పావని గారు గుర్తుకొచ్చి ఉంటారు. ఆమె కార్యకలాపాల గురించి తెలుసుకుందాం.

**మీ కెరీర్ గురించి మాతో వంచుకోండి.**

నేను బీఏ గ్రాడ్యుయేట్ ని. బీ.ఎస్.ఎన్.ఎల్ వన్ టౌన్ కార్యాలయంలో టెలిఫోన్ ఆపరేటర్ గా చేరాను. తర్వాత కేబుల్ ఆపరేటర్ గా పదోన్నతి పొందాను. అంతర్జాతీయ ప్రతిభా పురస్కారం పొందిన ఏకైక లేడీ కేబుల్ ఆపరేటర్ ను నేనే.

**మీ జీవితములో మలుపు తిప్పిన విషయం ఏమిటి?**

రాజకీయాల్లోకి రావడం. అవును, నాకు ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తి ఉంది, అందుకే 1981 లో భారతీయ జనతా పార్టీ (బిజెపి) లో చేరాను. వెంకయ్య నాయుడు గారితో కలిసి ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నాను. పార్టీలోని సాధారణ సభ్యురాలి నుంచి వార్డు అధ్యక్షురాలు, మహిళా మోర్చా అధ్యక్షురాలు, విశాఖ నగర ఉపాధ్యక్షురాలు, ఏపీ రాష్ట్ర మహిళా మోర్చా సంయుక్త కార్యదర్శి, తర్వాత ప్రధాన కార్యదర్శి వరకు నా రాజకీయ ప్రయాణం సాగింది. ఇప్పుడు బీజేపీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నాను.

ఒకసారి టీడీపీతో పొత్తు పెట్టుకున్న సమయంలో అల్లిపురం 16వ వార్డు నుంచి జీవీఎంసీ కార్పొరేటర్గా బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి కొంచంలో ఓటమి పాలయ్యాను.

**దయచేసి మన కుల సమాజానికి మీరు అందించిన సహాయ సహకారాలను వంచుకోండి.**

నేను ఒడిశా, చత్తీస్ గఢ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, తెలంగాణ, ఢిల్లీ మొదలైన రాష్ట్రాలకు వెళ్లి దివంగత శ్రీ ఎ.వి. జగన్నాథరావు పట్నాయక్, శ్రీ డబ్బీరు కృష్ణారావు, శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు వంటి జాతీయ నాయకులతో కలిసి సమైక్యాంధ్రుల జాతీయ సభలు, సమావేశాలకు హాజరయ్యాను. నేను విశాఖ శిష్టకరణ సేవాసంఘం లో సీనియర్ మహిళా మరియు కార్యవర్గ సభ్యురాలిని. ఆల్ ఇండియా శిష్టకరణ అసోసియేషన్ (ఏఐఎస్కేఏ) లో ఈసీ మెంబర్ గా ఉన్నాను.

తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో, అప్పుడప్పుడూ దేశవ్యాప్తంగా జరిగే కమ్యూనిటీ ఫంక్షన్లు, పిక్నిక్ లు, ఉచిత మెగా వివాహ వేదికలలో చురుకుగా పాల్గొన్నాను. మన కులాన్ని బీసీ, ఓబీసీ జాబితాలో చేర్చాలని వివిధ చోట్ల జరిగిన విచారణలకు జస్టిస్ పుట్టుస్వామి కమిషన్, దళ్వా సుబ్రహ్మణ్యం కమిషన్, ఈశ్వరయ్య కమిషన్ ముందు మన కులాన్ని హాజరుపరిచేందుకు మన నాయకులతో కలిసి హాజరయ్యాను. ఇటీవల, సెప్టెంబరు 13, 2023 న, డాక్టర్ లక్ష్మణ్, శ్రీ జివిఎల్ నరసింహారావు, శ్రీ రామ్మోహన నాయుడు, శ్రీ బి.చంద్రశేఖర్ లతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుతో కలిసి ఢిల్లీలో జరిగిన జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్.సి.బి.సి) కి హాజరయ్యాను.

**మీరు సాధించిన లేదా మరచిపోలేని సంఘటనలు.**

| | |
|---|---|
| **తండ్రి:** | కీ.శే. పోలుమహంతి సుదర్శన్ రావు పట్నాయక్ |
| **తల్లి:** | కీ.శే. అన్నపూర్ణ |
| **భర్త:** | స్వర్గీయ కూరాడ రామారావు |
| **కుమారుడు:** | కూరాడ మదన్ మోహన్ |
| **కుమార్తె:** | శ్రీమతి కురాడ తనూజా రాణి |
| **స్వస్థలం:** | కోటబొమ్మాళి, శ్రీకాకుళం జిల్లా |

జాతీయ స్థాయిలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యురాలిగా, జాతీయ చలనచిత్ర సెన్సార్ బోర్డులో సభ్యురాలిగా నామినేట్ కావడం ఎప్పటికీ మర్చిపోలేను. 2023 జూలై 1న నా పుట్టినరోజును వైజాగ్ లో బీజేపీ పార్టీ ఘనంగా నిర్వహించగా, రాజ్యసభ సభ్యుడు శ్రీ జి.వి.ఎల్.నరసింహారావు గారు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. నాకు లభించిన గుర్తింపును ఎప్పటికీ మర్చిపోలేను.

**మన కమ్యూనిటీకి మీ విలువైన సందేశం.**

తెలుగు రాష్ట్రాలకు చెందిన శిష్టకరణ మహిళలు చురుకుగా, ప్రోత్సాహకరంగా లేరు. మహిళా సభ్యులు, ముఖ్యంగా యువతరం ముందుకు వచ్చి సంఘ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

**లేఖపై మీ కామెంట్ ఏంటి?**

నేను క్రమం తప్పకుండా లేఖను ఆసక్తిగా అనుసరిస్తాను. మన కమ్యూనిటీ మన గురించి తెలుసుకోవడానికి ఇది ఒక అద్భుతమైన వేదిక. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన మన శిష్టకరణం మహిళల కార్యక్రమాల కవరేజ్ నాకు బాగా నచ్చింది.

**శ్రీమతి పావని గారు గ్రామ కరణం కు xచెందిన కుటుంబం. ఆమె తండ్రి తెంబూరు గ్రామ కరణం గా పనిచేశారు. రాజకీయ కార్యకలాపాలకు భర్త, సోదర సోదరీమణుల నుంచి ప్రోత్సాహం లభించింది. ఆమె చెప్పినట్లుగా, దివంగత శ్రీ ఎ.వి.జె.రావు గారు, శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారు, శ్రీ డబ్బీరు కృష్ణారావు గారు శిష్టకరణం కార్యక్రమాలకు మద్దతు ఇచ్చారు. ఆమె అన్ని కార్యకలాపాల్లో విజయవంతం కావాలని, ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీలో బలంగా ఉండటం వల్ల ఓబీసీ హోదా పొందాలని లేఖ ఆకాంక్షిస్తోంది.**

*- ముఖాముఖీ: సదాశివుని లక్ష్మణరావు*
*సేకరణ - జె. వి. చంద్రబాబు*
*- సంకలనం: మంత్రి నర్సింహారావు*

# బహిరంగ వేదిక

## గొప్ప విజయాలకు వినమ్రమైన ప్రారంభం ఉంటుంది

జర్మనీలోని బవేరియాలోని ఒక చిన్న పట్టణంలోని తన తల్లి వాష్ రూమ్ లో డస్లర్ బూట్ల క్లీట్స్ తయారీ ప్రారంభించాడు. అథ్లెట్ల నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ తగిన అథ్లెటిక్ బూట్ల క్లీట్స్ ను రూపొందించడానికి డాస్లర్ కు సహాయపడింది. ఈ ప్రక్రియలో లభించిన ఆత్మవిశ్వాసం 49 సంవత్సరాల వయస్సులో 1949 లో "ఆది డాస్లర్ ఆదిదాస్ స్పోర్ట్షుహ్ఫాబ్రిక్" అనే సంస్థను నమోదు చేయడానికి ప్రేరేపించింది. అడిడాస్, ఆది (అడాల్ఫ్) దాస్ (డాస్లర్) నుండి ఉద్భవించింది.

ఫిన్నిష్ స్పోర్ట్స్ కంపెనీ కర్హు స్పోర్ట్స్ నుండి 1, 600 యూరోలు మరియు రెండు విస్కీ బాటిళ్లకు కొనుగోలు చేసిన ఆదిదాస్ బ్రాండింగ్ లోగో - మూడు చారలు ఎంత విజయవంతమయ్యాయంటే, డాస్లర్ అడిడాస్ ను "మూడు చారలు కంపెనీ" గా అభివర్ణించాడు.

అథ్లెట్ల కోసం ఉత్తమ క్లీట్స్ సృష్టించాలనే డాస్లర్ యొక్క దార్శనికత 1954 లో హంగేరియన్లతో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్లో జర్మన్ జాతీయ ఫుట్ బాల్ జట్టు, ఆదిదాస్ క్లీట్స్ యొక్క కొత్త నమూనాను ధరించి, విజయం సాధించినప్పుడు నిరూపించబడింది. అప్పటి నుంచి అడుగడుగునా ఫుట్ బాల్ మైదనాలుపై ఆదిదాస్ ఇంటి పేరుగా మారి, ఆదిదాస్ అధిక నాణ్యత క్లీట్స్ మరియు అథ్లెటిక్ దుస్తులకు ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ బ్రాండ్గా ఎదిగింది. స్పోర్ట్స్ వేర్ రంగంలో నైకీ తర్వాత ఆదిదాస్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్పోర్ట్స్ కంపెనీ. డాస్లర్ యొక్క కథ నిర్దేశించిన ఖాతదారులు వారి కలలు, అవసరాలు మరియు నొప్పి పాయింట్ల గురించి వినడం యొక్క ప్రాముఖ్యతపై వెలుగునిస్తుంది.

బ్రాండ్ చరిత్ర —>




**పంచ్ లైన్:**

గొప్ప విజయాలకు దార్శనికత, నిబద్ధత మరియు పట్టుదలతో వినయపూర్వకమైన వినమ్రమైన ప్రారంభాలు ఉంటాయి.

*- రచన: మంత్రి నరసింహ రావు*

# ఆలంబన క్షేత్రం

## ఉచిత కాన్సర్ పరీక్షలు మరియు మందుల పంపిణి



వికాస తరంగిణి మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన మరియు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ డాక్టర్లు డా. లీలా గారు మరియు డా. సుభాషిని గారు అవగాహన మరియు 85 మందికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరం వికాస తరంగిణి సభ్యులు శ్రీమతి లత, శ్రీమతి కుసుమ మరియు మానవతా గాజువాక యూనిట్ ట్రెజరర్ శ్రీమతి పావని కోఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగునికి ట్రై సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమం గాజువాక మానవతా యూనిట్ ఛైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు, కో ఛైర్మన్ డి.వి ప్రసాద్ రావు, డైరెక్టర్లు డి అప్పారావు, కె.ఎం గోవిందరావు, కార్యదర్శి బలివాడ సత్య రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పాఠశాలకు కుర్చీల బహూకరణ



నాలుగేళ్ల పాటు కొత్తవలస ఎం.పి.యు.పి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా సేవలందించి, ఇటీవల బదిలీ అయిన కుదమ తిరుమలరావు, తన పూర్వ పాఠశాలకు నాలుగు కుర్చీలను బహూకరించారు. తిరుమలరావు నిరంతర కృషితో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల ఆవరణలో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. వాటర్ ట్యాంక్ కు నీరు వెళ్ళేలా, అక్కడ నుండి టాయిలెట్ గదులకు నీరు వచ్చేలా అవసరమగు పైపులన్నీ వేయించారు. టాయిలెట్లకు సంబంధించిన రిపేర్లన్నీ చేయించారు. పాఠశాలకు నేమ్ బోర్డు, గేటుకి రంగులు, సర్వశిక్షా అభియాన్ ప్రతిజ్ఞలు, ఎండీఎం మెనూ, టోల్ ఫ్రీ నెంబర్ ప్రకటన మున్నగు అనేక పెయింటింగ్ లను వేయించారు.

## విజయవాడ దుర్గమ్మ భక్తులకు ప్రసాదాల పంపిణీ

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.కుప్పిలి కీర్తి పట్నాయక్, రోజంతా ఉచిత దర్శనానికి వెళ్ళే వేలాది భక్తులకు పులిహోర, బూంది, తీపికొబ్బరుండలు, శనగలను అందజేసారు. భక్తులతో పాటు ఆలయ ప్రాంగణంలో విధినిర్వహణ గావిస్తున్న పోలీసులకు, ఇతర ఉద్యోగులకు కూడా ఈ ప్రసాదాలను అందజేసారు.






# ఆలంబన క్షేత్రం

## డా. అరికతోట కనకరాజు, (విరామ ప్రొఫెసర్) విరాళాలు- అక్టోబర్ -23

1) అతిథి గృహ నిర్మాణానికి విరాళం రూ. 25000 బాపట్ల వ్యవసాయ కళాశాలలో.




డా. కనకరాజు బాపట్ల వ్యవసాయ కళాశాల పాత విద్యార్థి (1964-68 బ్యాచ్). కళాశాలలోని పాత విద్యార్థులు (పూర్వవిద్యార్థులు) 1945 నుండి వార్షల వారీగా వివిధ బ్యాచ్‌ల సహకారంతో ఏదైనా కార్యక్రమంలో కళాశాలకు వచ్చినప్పుడు బస చేసేందుకు క్యాంపస్‌లో ఒక అతిథి గృహాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. కాబట్టి వారి బ్యాచ్ వాటాగా 10 లక్షలు వసూలు చేయాలని నిర్ణయించుకుంది. డా. కనకరాజు రూ. 25000 గెస్ట్ హౌస్‌కు విరాళమిస్తూ, 10 లక్షల లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉదారంగా విరాళాలు ఇవ్వమని బ్యాచ్‌లను ప్రోత్సహించారు.

2) శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధి పి.ఎన్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి లలిత త్రిపుర సుందరి దేవి పీఠానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సామాజిక సేవ ప్రముఖులు డాక్టర్ అరికతోట కనకరాజు ఉమా దంపతులు పదివేల రూపాయలు వితరణగా అందజేశారు. రాజరాజేశ్వరి లలిత త్రిపుర సుందర దేవి పీఠానికి మరింత ఆహ్లాదకరంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతగా పదివేల రూపాయల వితరణ అందజేశారు.



## ప్రపంచ వృద్ధుల దినోత్సవం కార్యక్రమం







అక్టోబర్ 1 ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్, వృద్ధుల యొక్క హక్కులను తెలియజేస్తూ, వృద్ధులను గౌరవించుకుంటే, సమాజం ఎంతో ఆదర్శంగా ముందుకు వెళుతుందనే ఉద్దేశంతో, విజయనగరం పట్టణంలో, కనపాక శివాలయం దగ్గర ఉన్న నవజీవన వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఆపిల్ పళ్ళు, బ్రెడ్, బిస్కెట్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా, మదర్ థెరీసా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు అయిన శ్రీ త్యాడ వేణుగోపాలం ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో సంఘ సభ్యులు హైమావతి, మరియు నవజీవన వృద్ధాశ్రమం మేనేజర్ శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల వ్యవసాయకళాశాల అలుమ్ని పుస్తకాలు శ్రీకాకుళం జిల్లా డిస్ట్రిక్టు లైబ్రరీ వారికి అందజేత

2023-10-1నాడు శ్రీకాకుళం డిస్ట్రిక్టు లైబ్రరీ ని సందర్శించి ఇంఛార్జి లైబ్రేరియన్ గారయిన శ్రీ యస్.వి రమణమూర్తిని కలిసి బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థులు పర్యవేక్షణలో డా. ఐ.వి సుబ్బారావు స్మారక కమిటీవారు ప్రచురించిన కొత్తపుస్తకాలు, 1945 నుండి 2020 బ్యాచ్ ల వారీగా సంక్షిప్త జ్ఞాపకాలు నిక్షిప్తపరిచిన "ఒకనేల అనేక ఆకాశాలు" అనే పుస్తకాన్ని, జీవితంలో ఉన్నతస్థాయిలను అందుకున్న పూర్వవిద్యార్థుల జీవన చిత్రాలు పొందుపరిచిన మూడు పుస్తకాలు "వెలుతురు తోవలు, వెలుగుపూలు మరియు వెలుగుదివ్వెలు" పుస్తకాలను కళాశాల 1979 బ్యాచ్ విద్యార్థి, రిటైర్డు ఇండియన్ బ్యాంకు ఛీఫ్ మేనేజరు శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారు అందించారు. వారు ఈ పుస్తకాలను చూసి బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థుల జీవన చిత్రాలు చదువరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని తెలిపి ఇలాంటి మంచి పుస్తకాలు వారి లైబ్రరీకి ఉచితంగా అందజేసినందుకు పుస్తక సంపాదకులు శ్రీ గోపీచంద్ గారికి, పబ్లిషర్స్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ఉద్యోగి శ్రీ బలివాడ హరిబాబు కూడా హాజరయినారు.

## పెందుర్తి లో ' శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ ' ఎనిమిదవ ఈవెంట్ జయప్రదం

లిఫ్టింగ్ హ్యాండ్ ఎనిమిదవ ఈవెంట్ 08-10-2023న, బంధువైన శ్రీ కుప్పిలి జగదీష్ స్వగ్రామం, విశాఖపట్నం జిల్లా, పెందుర్తి లిఫ్టింగ్ హ్యాండ్ సభ్యులు ఇచ్చిన 31,501/- అమౌంటును, మరియు సభ్యుడైన శ్రీ ఇప్పలవలస గోపి అందించిన నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులన సంఘ సభ్యులు శ్రీ త్యాడ ప్రసాద్, శ్రీ ఏ.ఆర్.కె రావ్, శ్రీ పి.వి.ఆర్ మూర్తి , శ్రీ బగ్గాం జోగారావు సమక్షంలో అందించడం జరిగింది. ఈవెంట్ కి విచ్చేసిన ముగ్గురు సభ్యులకు, ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన 40 మంది సభ్యులకు, పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇలాగే ముందు



ముందు జరిగే ఈవెంట్లకి సభ్యులు అందరూ సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నాం. అలాగే ఈ ఎనిమిదవ ఈవెంట్ ఇంతటితో ముగించడం జరిగింది అని శ్రీమతి పట్నాయకుని సంజుక్తా ప్రసాద్, శ్రీ త్యాడ ప్రసాద్ తెలియచేసారు.

## 56 సార్లు రక్తదానం ఇతర నిస్వార్థ సేవలకు ప్రసాద్ కు సన్మానం



నగరం జిల్లా అయ్యన్నపేటకు చెందిన మదర్ తెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ - అధ్యక్షులు & ఫౌండర్, శ్రీ త్యాడ వెంకట సత్య నాగప్రసాదరావు పట్నాయక్ ఇప్పటివరకు 56 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగింది. అలాగే 100 బ్లడ్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. పర్యావరణం పరిరక్షణలో భాగంగా, ప్రతి సంవత్సరం మట్టి వినాయకుడు ప్రతిమలు పంచడం జరుగుతుంది. గాంధీ జయంతి సందర్భంగా జె.డి ఫౌండేషన్ అధినేత శ్రీ జె.డి లక్ష్మీనారాయణగారు విజయనగరం జిల్లా జామి మండలంలో జాగర గ్రామం లో మాతృభూమి సేవ సంస్థ వారు ఏర్పాటుచేసిన గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ కార్యక్రమం కి మాతృభూమి సేవ సంస్థ అధ్యక్షులు ఇప్పలవలస గోపాలరావు గారి ఆహ్వానం మేరకు సన్మాన గ్రహీతగా వెళ్లిన శ్రీ త్యాడ ప్రసాద్ నిస్వార్థ సేవలను గుర్తించి శ్రీ జె.డి లక్ష్మీనారాయణగారు, ఘనంగా సన్మానం చేసి మెమొంటో అందజేసారు. ఈ కార్యక్రమంలో మరో విశిష్టత అతిథి లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బీశెట్టి, బాబ్జిగారు శ్రీ భారతానందస్వామిజీ గారు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షులు జె ఈశ్వరప్రసాద్ గారు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ఆలంబన క్షేత్రం

## ఉచిత మెడికల్ కేంపు, ఉచిత ప్రసాద వితరణ






దసరా శరన్నవరాత్రులు సందర్భంగా విజయవాడ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెడికా వారు ఉచిత మెడికల్ కేంపు మరియు ఉచిత ప్రసాద వితరణ ఏర్పాటు చేసి 24x7 సర్వీసు అందించుతున్నారు. దీని కన్వీనరు గా శ్రీ గుమ్మా ఉమాశంకరరావు నిర్వహణ బాధ్యతలు స్వీకరించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఏజెన్సీ ప్రాతంలో గల అరుకు దగ్గర లో ఎస్ కోట నుంచి 15 కిమిదూరంలో గల శివలింగపురంలో కొంతమంది యువకులు పూర్తిగా మత్తు పదార్థాలకి బానిస అవుతూ, విచక్షణరహితంగా ప్రవర్తించడం వలన వారి తల్లి తండ్రులు చాలా వేదనకు గురి అయి శ్రీదేవి విజ్ఞాన్ జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి ఈ విషయం తేవడం జరిగిందని ట్రస్ట్ అధినేత్రి కీర్తి పట్నాయక్ అన్నారు.

ఈ విషయమై యువత మత్తు పదార్థాలకు బానిస అయ్యి బంగారు భవిష్యత్తు పాడు చేసుకోకూడదు అని నేరుగా ఏజెన్సీ ప్రాంతంనకు వెళ్లి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అధకారమవుతుందని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువత మత్తు మందు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటుసుకొంటాయన్నారు.

ముఖ్యంగా విద్యార్థి దశలోనే మత్తు బానిస అవుతారని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలపై అవగాహపెంచుకొని గ్రామాల్లోని ప్రజలకు వాటి పరిస్థితి గురించి వివరించాలని కీర్తి పట్నాయక్ అన్నారు.


కలం పోరాటం
KALAM PORATAM TELUGU DAILY
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## 300 మందికి అన్నదానం నిర్వహించిన ఏ.ఎస్ ఫౌండేషన్

దసరా నవరాత్రుల సందర్భంగా ఏ.ఎస్ ఫౌండేషన్ అధినేత, కరణం శిష్టకరణం ఐక్యవేదిక ప్రెసిడెంట్ శ్రీ ఆవిలాల శ్రీధర్ ఆధ్వర్యంలో నవరాత్రులలో ప్రతిరోజు 300 మందికి అన్నదానం జరిగింది.

అవిలాల శ్రీ పిల్లారేశ్వర స్వామి ఆలయంనందు ఆరోజు తయారు చేసిన పదార్థాలు పిల్లారేశ్వర స్వామికి, పార్వతి దేవికి, లక్ష్మీదేవి అవతారంనందు ఉన్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లికి, యారాలమ్మకు, ఓం శక్తికి, అందరికీ పూజ చేసి నైవేద్యం సమర్పించిన తరువాత రుయా హాస్పిటల్ గేట్ ముందర పేషెంట్స్ మరియు వారి అటెండర్స్కు పొంగలి ఊరగాయ మినరల్ వాటర్ అందించడం జరిగింది.

1) తేదీ - 15 అక్టోబర్: దాతలు శ్రీమతి సునీత, శ్రీ వి రమేష్. ఆర్ముగం పిళ్ళై గారి జ్ఞాపకార్థం

2) తేదీ - 17 అక్టోబర్: దాతలు అవిలాల సుబ్బారెడ్డి, శ్రీమతి జాక్షమ్మ.

3) తేదీ - 18 అక్టోబర్: దాతలు శ్రీమతి ఆదెం సుగుణమ్మ, కుమారులు ప్రసాద్ రెడ్డి, కుమార్ రెడ్డి. శ్రీ ఆదెం గోవర్ధన్ రెడ్డి గారి జ్ఞాపకార్థం.

4) తేదీ - 19 అక్టోబర్: దాతలు శ్రీమతి & శ్రీ అవిలాల తనూజ్ రెడ్డి, శ్రీమతి & శ్రీ అవిలాల హేమంత్ రెడ్డి. అవిలాల జయరామ రెడ్డి, అవిలాల క్రిష్ణమ్మ, అవిలాల చంద్ర శేఖర్ రెడ్డి గారి జ్ఞాపకార్థం.

5) తేదీ - 20 అక్టోబర్: దాతలు శ్రీమతి మన్యం భారతమ్మ & మన్యం రవీంద్రా రెడ్డి.

6) తేదీ - 21 అక్టోబర్: దాతలు శ్రీమతి & శ్రీ కళత్తూరు భూపాల్ రెడ్డి, శ్రీమతి & శ్రీ కళత్తూరు ఆదర్శ్ రెడ్డి. కళత్తూరు రాఘవ రెడ్డి, కళత్తూరు మంగమ్మ గారి జ్ఞాపకార్థం.

7) తేదీ - 22 అక్టోబర్: దాతలు శ్రీమతి మణెమ్మ & శ్రీ పూడి మునిక్రిష్ణా రెడ్డి, శ్రీమతి హిరణ్మయి & శ్రీ మన్యం మహేష్ రెడ్డి. పూడి రాజ్ కిరణ్ జయంతి సందర్భంగా.




8) తేదీ - 22 అక్టోబర్ సాయంత్రం: దాత అనూష.

9) తేదీ - 23 అక్టోబర్: శ్రీమతి & శ్రీ డా. కళత్తూరు గెరటా రెడ్డి. అవిలాల క్రిష్ణారెడ్డి, అవిలాల సుబ్బమ్మ, కళత్తూరు చెంగమ్మ, అవిలాల సుబద్రమ్మ గారి జ్ఞాపకార్థం.

## శ్రీ హెల్ప్ అల్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

పి ఎం పాలెం శ్రీహెల్ప్ అల్ అసోసియేషన్ కార్యాలయములో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గత రెండు నెలలుగా జరిగిన చారిటీ కార్యక్రమములు మరియు నవంబర్ నెల లో జరగబోయే కార్యచరణ వివరములను చర్చించుకోవడం జరిగింది.

ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ లయన్ డొంకాడ అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎం లక్ష్మీ, కోశాధికారి శ్రీ సతీష్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ శ్రీ వై సంతోష్ కుమార్, ఉపాధ్యక్షురాలు శ్రీమతి పాడి కనకమహాలక్ష్మి గారు, శ్రీమతి గొడబ గౌరీ మరియు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఆలంబన క్షేత్రం

## వికలాంగుల అనాథాశ్రమం లో సంస్మరణ




శిష్టకరణ సంఘం సీనియర్ నాయకులు రాష్ట్ర భారత వర్తక సంఘం నాయకులు మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఫౌండర్. మాజీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ శ్రీ పి.యస్.పట్నాయక్ గారి స్మృత్యర్థం, శ్రీ పోట్నూరి.తిరుపతి రావు గారు రాష్ట్రపతి (అవార్డు గ్రహీత) చే అచ్యుతాపురం నందు నడుపుతున్న వికలాంగుల అనాథశ్రమం నందు జరుపుకోవడమైనది.

## హృదయ శస్త్ర చికిత్సకు నగదు సహాయాలు



విశాఖపట్నం, పెదగంట్యాడకు చెందిన శ్రీ మంత్రిరవికుమార్ గారి వైద్యఖర్చుల నిమిత్తం దాతలెందరో (ముఖ్యంగా శిష్టకరణ దాతలు) నగదు సహాయాన్ని అందిస్తున్నారు. ముందుగా బెంగళూరు కు చెందిన శ్రీ చెదరివ్రసాద్ గారు రూ 5000/- నగదుసాయం పంపారు. గాజువాక దరి పెదగంట్యాడ నెల్లిముక్కు ప్రాంతానికి చెందిన శ్రీ మంత్రి మోహనరావు పట్నాయక్ మరియు వారి దగ్గరి కుటుంబ సభ్యులు మొత్తం 18 మంది (వీరంతా రవికుమార్ గారి దగ్గరి బంధువులు) రూ 62000/- నగదు సాయాన్ని అందించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం. వీరి స్ఫూర్తితో మన శిష్టకరణ దాతలు ముందుకొచ్చి నగదుసాయం అందించాలని కోరుకుంటున్నాము.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని సోమవారం ఉదయం ఘనంగా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ కె. సత్యం ఆదేశాలతో పట్టణ నిరాశ్రయుల భవనం మేనేజర్ త్యాడ రామకృష్ణారావు (బాలు) నిర్వహించారు.




## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN
PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg (Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

**సంప్రదించండి : 8074800939**


## స్వచ్ఛ సర్వేక్ష్ కార్యక్రమం

స్వచ్ఛ సర్వేక్ష్ కార్యక్రమంలో ఏ.డీ.సీ సన్యాసిరావు గారు ఆహ్వానం మేరకు శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ సంస్థ బృందం వారితో ఆర్.కె బీచ్ దగ్గర పాల్గొనడం జరిగింది.



## ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమధాన్

జీ.వీ.ఎం.సీ ఏ.డి.సి సన్యాసిరావు ఆహ్వానమేరకు శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ సంస్థ అధినేత్రి కీర్తి పట్నాయక్ బృందం వారితో రామకృష్ణ బీచ్ దగ్గర ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమధాన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బీచ్ పరిసర ప్రాంతాలను ట్రస్ట్ సభ్యులతో కలిసి శుభ్రపరిచారు.



## శ్రీకాకుళంలో కమ్యూనిటీ భవనం కోసం 1.5 లక్షల విరాళం



శ్రీ చిక్కాలవలస ఈశ్వర్ కుమార్ (గ్రేట్ ఇంజనీర్ దివంగత సి.ఆర్.ఎం పట్నాయక్ మనవడు) అక్టోబర్ 3వ తేదీన శ్రీకాకుళంలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను సందర్శించారు. నిధుల కొరతతో నిర్మాణం ముందుకు సాగలేదు. పనిని పూర్తి చేసి మా సంఘంలోని సభ్యుల ఉపయోగంలోకి తీసుకురావడానికి సుమారు 7 లక్షల రూపాయలు అవసరం. అందుకే రూ. 1.5 లక్షలు విరాళంగా ఇచ్చారు. మరియు మన కమ్యూనిటీ ప్రజల ఉపయోగం కోసం శ్రీకాకుళం ఒక అద్భుతమైన స్థలాన్ని కలిగి ఉండటానికి మీరు చేయగలిగినదంతా సహాయం చేయవలసిందిగా అభ్యర్థించారు. ప్రతి సభ్యుడు రూ. 10 విరాళాలు ఇస్తే భారీ మొత్తం వస్తుంది.

# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## TSSKA, హైదరాబాద్ పిక్నిక్ ఆహ్వానం మరియు వివాహ పరిచయ వేదిక

**తెలంగాణ రాష్ట్ర శిష్టకరణం అసోసియేషన్ :: హైదరాబాద్**

**రెజి. నం: 214/2015 [APSK Regd. నం: 88/1965]**

**సెల్ మరియు వాట్సాప్: 799516128 ఇ-మెయిల్ ఐడి: tsskahyda,gmail.com**

**పిక్నిక్ ఆహ్వానం**

నా ప్రియమైన బంధువు, తేదీ: 16.10.2023.

03.12.2023 ఉదయం 9.00 గంటలకు జరగనున్న మన శిష్టకరణాల పిక్నిక్‌కి మీ కుటుంబ సభ్యులు మరియు బంధువులతో కలిసి హాజరు కావాలని మనవి.

వివరాలు:

పిక్నిక్ తేదీ: 05.12.2023 (ఆదివారం) ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 3.30 వరకు

పిక్నిక్ స్పాట్: మెల్కోట్ పార్క్, విట్టల్వాడి/నారాయణగూడ, HYD.

ఏర్పాట్లు: ఉదయం టిఫిన్, టీ, కాఫీ, భోజనం మరియు సాయంత్రం స్నాక్స్ మరియు టీ

ఈవెంట్‌లు: (1) పిల్లలు మరియు పెద్దల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు

(2) నిపుణులచే ధ్యానం మరియు ప్రేరణపై ప్రసంగం

(3) ప్రముఖ వైద్యుల ఉపన్యాసాలు మరియు సలహాలు

(4) ఇతర ఆసక్తికరమైన ప్రోగ్రామ్‌లు.

మీ హాజరు నిర్ధారణ కు కింది ఎవరినైనా సంప్రదించండి:

| | |
|---|---|
| (1) S. త్రినాథ స్వామి7995161283 | (2) P. మహేష్ కుమార్ 8885511666 |
| (3) N. సత్య ప్రసాద్ 9550426577 | (4) B.M. శ్రీకాంత్ 9948297754 |
| (5) బి. ప్రేమ్‌చంద్ 9948297754 | (6) బి.వి.రమణ మూర్తి 9440797618 |
| (7) డి. చక్రపాణి 9848022246 | (8) డి. రఘు 8527297754 |
| (9) లక్ష్మీనారాయణ 8121946587 | (10) పక్కి త్రినాధ్ 9603542670 |

30వ వధువు మరియు వధూవరుల జాబితా (వివాహ పరిచయ వేదిక బుక్‌లెట్) వేదిక వద్ద పంపిణీ చేయబడుతుంది.

దీని కోసం, తల్లిదండ్రులు/గార్డియను తమ భావి వధూవరుల వివరాలను ఈ క్రింది ఫార్మాట్ లో వాట్సప్ నెంబరు: 7995161283 లేదా ఇమెయిల్ ఐడి: tsskahyd@gmail.com కు 15.11.2023 లోగా పంపవలసిందిగా మనవి.

1. అబ్బాయి/అమ్మాయి పేరు (ఇంటిపేరుతో):
2. అర్హతలు:
3. ప్రస్తుత వృత్తి పూర్తి చిరునామా, సెల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి:
4. పుట్టిన తేదీ, సమయం, పుట్టిన ప్రదేశం మరియు గోత్రం:
5. నక్షత్రం, రాశి, ఎత్తు, రంగు మరియు స్వస్థలం:
6. తండ్రి/గార్డియను పేరు:
7. తో తండ్రి/గార్డియను వృత్తి, పూర్తి చిరునామా, సెల్ నెంబరు మరియు మెయిల్ ఐడి:
8. తండ్రి/గార్డియను నివాస చిరునామా:
9. ఒకవేళ తల్లిదండ్రులు/గార్డియను హైదరాబాద్ బైట ఉన్నట్లయితే, దయచేసి హైదరాబాద్ లోని లోకల్ కాంటాక్ట్ చిరునామాను సెల్ నెంబరు, వాట్సప్ నెంబరు, మరియు ఇమెయిల్ ఐడితో ఇవ్వండి.

నమస్కారం, భవదీయులు,

(ఎల్.డి.ప్రసాదరావు) త్రినాథ స్వామి,

ప్రెసిడెంట్-ఇంచార్జ్ జనరల్ సెక్రటరీ

## శిష్టకరణ సంక్షేమ సంఘం, హైదరాబాద్ కార్తీక సమారాధన వనభోజనాలు

హైదరాబాదు శిష్టకరణ సంక్షేమసంఘం వారు 10-12-2023 ఆదివారంనాడు హైదరాబాదు లో బి.హెచ్.ఈ.ఎల్ యూనియన్ గార్డెన్ లో నిర్వహించుటకు వారి కార్యవర్గం నిర్ణయించినది.

ఈ కార్యక్రమంలో వివాహం వేదిక పరిచయాలు, జాబ్ మేళా ఐటీ, నాన్ ఐటీ రంగాలలో, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, శిష్టకరణ బంధు సమాజము అశేషంగా కుటుంబ సమేతంగా తరలిరావాలని "స్వా* గౌరవ అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణ రావు తెలిపారు.




## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అశేష బంధువర్గం హాజరు



శ్రీమతి డి రమ మరియు శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టకరణం, వారి నివాసంలో 8/10/23 న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవము అంగరంగ వైభవముగా వేద పండితులచే పూజలు నిర్వహించారు. వారి పిలుపు పై అశేష శిష్టకరణ బంధువులు కుటుంబ సమేతముగా విచ్చేసి తీర్థ ప్రసాదములు, భోజనం స్వీకరించారు. అంతేకాక తెలంగాణ సోండి కుల ప్రధాన సభ్యులు కుటుంబ సమేతంగా మరియు బి.జె.పి ప్రముఖులు హాజరయ్యారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమము జరిపిన శ్రీ డబ్బీరు కృష్ణారావు దంపతుల కు లేఖ అభినందనలు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## రాజకీయాల్లో శిష్టకరణాలు -అక్టోబర్ 2023



1) ఇచ్ఛాపురం పార్టీ పట్న వైయస్సార్ పార్టీ అధ్యక్షులుగా శ్రీ బలివాడ ప్రకాష్ రావు పట్నాయక్ ను పార్టీ నియమించింది.



2) గౌరవ కేంద్ర రైల్వే మరియు టెక్స్టైల్ శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీమతి దర్శన జర్దోష్ గారు విశాఖపట్నం రైల్వే స్టేషన్ కు ఉదయం 10 గంటలకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనుటకు విచ్చేసిన సందర్భంగా ఆహ్వానంపలికి వారితో స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో పాల్గొని ఆమెనుండి ప్రశంసలందుకున్న మన శిష్టకరణం సీనియర్ బిజేపి మహిళానాయకురాలు శ్రీమతి కూరాడపావని.



3) విశాఖ జిల్లా బిజేపి పార్టీ కార్యాలయంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి గారిని విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ పి వివి ప్రసాద్ రావు పట్నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసి సాలువాతో వారిని సన్మానించడం జరిగింది.



4) భారతీయజనతా పార్టీ కిసాన్ మోర్చాబ్యాంకింగ్ సెల్ రాష్ట కన్వీనర్గా శ్రీ కుప్పిలి వెంకటరమణ ను రాష్ట్ర కిసాన్మోర్చా అధ్యక్షులు సిహెచ్మా ర్ స్వామి నియమించారు.ఈ సందర్భంగా కేవీ రమణమాట్లాడుతూ నేను గతంలోకిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, రాష్ట కర్యదర్శిగా,రాష్ట్రకౌన్సిల్ మెంబర్ గా పనిచేయడం జరిగిందన్నారు. పార్టీఅప్పుజెప్పిన బాధ్యతలకు పూర్తిగా న్యాయం చేస్తానని తెలిపారు.రు.



5) తమ B. C.హక్కులను కాల రాస్తున్న విధానాన్ని, నిన్న BC నాయకుడు మరియు మాజీ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారి అక్రమ అరెస్టు ఉదాంతాన్ని, తెదేపా నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరును శ్రీమతి నారా భువనేశ్వరి గారికి వివరిస్తున్న. తెదేపా శిష్టకరణాల సాధికార సమితి కన్వీనర్. అక్క మహంతి రాజా



6) ఐక్య వేదిక సభ్యులు, యువ నాయకు[illegible]మ్మాళి వాస్తవ్యులు శ్రీ నౌపాడ భరత్ వికాస్, యజ్ఞవివేక్ మన కుల సంఘాలతో పాటు అటు రాజకీయల్లోనూ ఉత్సాహం కనబరుస్తున్నారు.

7) శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కోశాధికారి మరియు గుంటూరు జిల్లా ఓబిసి మోర్చా ఇంఛార్జి గా నియమితులయి




8) విశాఖపట్నంజిల్లా వెల్లంకి పట్టణం వాస్తవ్యులు, శుభబలరాం ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, సంఘసేవాతత్పరులు, శిష్టకరణం ప్రముఖ రాజకీయనాయకులు అయిన శ్రీ పట్నాయకుని వెంకటవరప్రసాదరావు పట్నాయక్ భారతీయజనతాపార్టీ విశాఖపట్నంజిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులయినందుకు అభినందనలు తెలియజేద్దాం.

9) సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమం ఈరోజు శ్రీకాకుళం నుండి ప్రారంభమై రాష్ట్ర సరిహద్దు అయినటువంటి ఇచ్ఛాపురంలో ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనూష పట్నాయక్ కార్పొరేషన్ డైరెక్టర్లు అయిన శ్రీ ఉరిటి అప్పారావు గారు, శ్రీ KVరమణ మూర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘ అధ్యక్షులు శ్రీ SNKమహంతి మరియు మానాపురం సురేష్ కుమార్ పాల్గొన్నారు. శ్రీ వైవి సుబ్బారెడ్డి గారితో మన సామాజిక ఆర్థిక స్థితిగతుల గూర్చి చర్చించడం జరిగింది.



## కరణం శిష్టకరణం ఐక్య వేదిక బ్యానర్ ఆవిష్కరణ

మన తిరుపతి ప్రెస్ క్లబ్ ప్రెస్ నోట్....

*** అవిలాల శ్రీధర్ ఆధ్వర్యంలో కరణం శిష్టకరణం ఐక్య వేదిక బ్యానర్ ఆవిష్కరణ***

శిష్టకరణం రాష్ట్ర అధ్యక్షులు అయిన శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు కరణం శిష్టకరణం ఐక్యవేదిక బ్యానరు స్థానిక మన తిరుపతి ప్రెస్ క్లబ్ నందు మరియు తిరుపతి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అవిలాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. మన తిరుపతి ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుమాట్లాడుతూ, కరణం శిష్టకరణం ఒకటేనని జిల్లాల వారిగా కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఒకటేనని రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నారు. ఇకమీదట అందరం కలసి ఒక్కటిగా ముందుకు వెళతామని సంపూర్ణ మద్దతు తెలుపుతూ కరణం శిష్టకరణం ఐక్యవేదిక మున్ముందు ఐక్యతతో ముందుకు వెళ్లాలని, వేదిక కార్యక్రమాలు ఉత్సాహంగా చేస్తూ కులాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు.

మరియు శ్రీ పోలు మహంతి ఉమామహేశ్వర రావు కుమారులైన శ్రీ పోలుమహంతి వెంకట సాయి రాజేష్, పోలుమహంతి వెంకట సాయి మనోజ్ ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్-1 నందు ఉత్తీర్ణులై డిటెక్ట్ ఫైర్ ఆఫీసర్ గా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పదవులు పొందిన సందర్భంగా వారి ఇరువురికి దుశ్శాలువతో సన్మానం చేశారు, వీరిరువురినీ అభినందించుటకు పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారి స్నేహితులైన రామచంద్రరాజు గారు, ఎన్.వి. రమణారెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవిలాల శ్రీధర్, కరణం నిరంజన్ బాబు, కరణం ఏడుకొండలు, రామచంద్రరాజు గారు, ఎన్.వి.రమణారెడ్డి, కరణం హరీశ్వర్, గిరీష్, వసుమతి, సాయి సుజాత, విజయ భారతి, కరణం శిష్ట కరణం ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## విశాఖ శిష్టకరణ సేవా సంఘం వనభోజన, వివాహ వేదిక కార్యక్రమం పై తీర్మానం

08.10.2023 విశాఖ శిష్టకరణ సేవా సంఘం, కంచరపాలెం కమిటీ సమావేశం, గౌ అధ్యక్షులు శ్రీ సదాశివుని బాబూ రావు అపార్ట్మెంట్ మెయిన్ హాల్ లో వారి అధ్యక్షతన జరిగింది. 19.11.2023 కార్తీక మాస మొదటి ఆదివారం కార్తీక వనభోజనాలు (పిక్నిక్) చేయుటకు సభ్యులు ఏకపక్ష ఆమోదం తో తీర్మానించడమైనది. ఈ సందర్భంగా ప్రతీ త్రైమాసిక వివాహ పరిచయ వేదికను, ఈ నెల నిర్వహించె ఈ వేదికను పిక్నిక్ రోజు చేద్దాం అని సభ్యులు సూచనమేరకు ఆమోదించబడినది.

పిక్నిక్ స్థలము: విశాఖపట్నం మాధవధార లోని శ్రీ శ్రీ శ్రీ వేణగోపాలస్వామివారి ఆలయందరి మామిడితోటలో.

తేదీ: 19-11-2023 ఆదివారం

1) ఉదయం 9గం: కార్తీకదీపారాధన,పూజ

2) ఉ. 9-30గం - 10గం: బ్రేక్ ఫాస్టు, టీ

3) ఉ. 10గం: కుటుంబసభ్యుల పరిచయాలు

4) ఉ. 11గం: ప్రముఖుల, ముఖ్యఅతిథుల ప్రసంగాలు

5) ఉ. 12గం నుండి: పిల్లలకు, మహిళలకు ఆటలపోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు.

6) మ. 1గం: వనభోజనాలు, లంచ్ బ్రేక్

7) మ. 2గం: వధూవరుల వ్యక్తిగత పరిచయాలు, వివరాల పుస్తకం ఆవిష్కరణ, హాజరయినవారందరికి ఉచిత పంపిణీ

8) సా. 4 గం: ఆటపాటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం

9) సా. 5గం: వందనసమర్పణ.

10) పై సమయాలతో సంబంధం లేకుండా ఉదయం 10 గం నుండీ పిక్నిక్ వద్దనే ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడే వెన్యూ వద్ద శిష్టకరణ ఉచిత మెగా వివాహ పరిచయ వేదిక (ఆలిండియా శిష్టకరణ సంఘం మేరేజ్ బ్యూరో మరియు విశాఖ శిష్టకరణ సేవా సంఘం, కంచరపాలెం వారి సౌజన్యంతో) నిరాటంకంగా నిరాఘాటంగా నిర్వహించబడుతుంది. అది ఉదయం 10గం నుండి సాయంత్రం 5గం వరకూ ఉంటుంది. హాజరయే సభ్యులందరూ గమనించగలరు.

విశాఖ శిష్టకరణ సేవాసంఘం, కంచరపాలెం

అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, కార్యవర్గం



## విజయనగరం శిష్టకరణ సంఘం కార్తీక వనభోజన ఆహ్వానం





తేది 08.10.2023 విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎం.పీ గౌరీశ్వర రావు అపార్ట్మెంట్ అయిన, పాత బస్టాండ్ దగ్గర ఉన్న బృందావన అపార్ట్మెంట్ ఆఫీసులో విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం, విజయనగరం శిష్టకరణ సంఘం పట్టణ శాఖ, మరియు విజయనగరం శిష్టకరణ సంఘం ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం, విజయనగరం పట్టణంలో శిష్టకరణ సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో, ఎంప్లాయిస్ అసోసియేషన్, విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం సహాయ సహకారాలతో "కార్తీకవనభోజనం" తేదీ మరియు స్థలం గురించి చర్చించి, నిర్ణయం తీసుకోవడం జరిగింది.

కార్తీక వనభోజనం తేదీ: 03/12/2023, అనగా, ఆదివారం, స్థలం నెల్లిమర్ల వెళ్లే రూట్లో సారిపల్లి వెళ్లే దారిలో, ఏటి ఒడ్డున ఉన్న ఆయుర్వేద ఆశ్రమం ఎదురుగా ఉన్న, మన బంధువు అయిన, శ్రీ అల్లెనా బాలక్రిష్ణ రమేష్ తోటలో జరుపుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నది ఒడ్డున పురాతనమైన ఈశ్వరుడి ఆలయం(దిబ్బేశ్వర స్వామి) కూడా కలదు. కనుక విజయనగరం పట్టణం మరియు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో మన బంధువులందరూ ఈ కార్తీక వనభోజన మహోత్సవానికి తప్పకుండా హాజరై, మన శిష్టకరణ సంఘ ఐక్యతను చూపిస్తూ, కార్తీక వనభోజనాన్ని మహోత్సవాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాం అని సంఘ సభ్యులు విన్నవించారు.

## సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ కార్తీక వనభోజన మహోత్సవం

ప్రకృతి చక్కని ఆకృతిలో తీర్చి దిద్దినట్టు చుట్టూ కొండలు మధ్యలో విశాఖ నగర దాహార్తిని తీర్చే చక్కని మంచినీటి సరస్సు ఆ క్రిందనే అందాలొలికే ఆహ్లాదకరమైన పచ్చని చెట్లు మెలికలు తిరగిన రోడ్లతో కడురమ్యమైంది మన ముడసర్లోవపార్కు, అదిగో సరిగ్గా అదే చోట ఆదివారం అనగా తే. 03.12.2023 దీ, ఉ. గం. 10.00 ల నుండి సా. గం. 4.00 ల వరకు జరుగబోతోంది మన సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ కార్తీక వనభోజన మహోత్సవం. బంధువుల పరిచయాలు, ఆటలు, పాటలు, కథలు, కబుర్లు ఇంకా సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా ఎన్నో సందళ్ళతో సందడి చేద్దాం. సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ సభ్యకుటుంబాలతో పాటు మన బంధువర్గాలు కూడా సకుటుంబ సమేతంగా విచ్చేసి కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. గమనిక: 2023 సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ వివాహ పరిచయవేదిక పుస్తకాలు కావలసిన వారికి ఇవ్వబడును. గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ అధ్యక్షులు, కోటిపాం రామశంకర రావు ప్రధాన కార్యదర్శి సహా సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ సంపూర్ణ కార్యవర్గం అందరిని ఆహ్వానిస్తున్నారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## యన్.సి.బి.సి ఛైర్మన్ తో ఓబీసీ కై శ్రీ రామ్మోహన్ నాయుడు పునః సమావేశం





గౌరవ పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు రాష్ట్రంలోని తూర్పు కాపు, కళింగ వైశ్య, శిష్టకరణ, సొండి, అరవ కులాలను ఓబీసీలో చేర్చే ప్రక్రియ వేగవంతం చేయాలని కేంద్ర వెనుకబడిన వర్గాల కమిషన్ చైర్మన్ గంగారాం అహిర్ గారిని ఢిల్లీలో కలిసి, కోరడం జరిగింది. దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయి నెల రోజులు పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఆయనకు మరోసారి గుర్తు చేస్తూ, వీలయినంత త్వరగా లబ్ది చేకూర్చాలని విన్నవించాం. ఆయన కూడా సానుకూలంగా స్పందించి, తమవైపు నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ప్రక్రియ కొనసాగిస్తున్నామని హామీ ఇచ్చారు. ఎంపీగా ప్రజలకు మేలు చేసే అంశంపై చొరవ తీసుకోవడం నా బాధ్యతగా భావిస్తాను అని శ్రీ నాయుడు అన్నారు.

## విజయ ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభం



24-10-2023 నాడు విశాఖపట్నంలో శిష్టకరణం యువ ఫిజియోథెరపిస్టు డాక్టర్ వినీల బాయ్ పట్నాయక్ గారి విజయ ఫిజియోథెరపీ క్లినిక్ ను ముఖ్య అతిథులు హ్యూమన్ రైట్స్ నాయకులు శ్రీ మంత్రి శ్యాం ప్రసాద్, మరియు సీనియర్ వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్ మహంతి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డా. వినీలాబాయి పట్నాయక్ నాన్నగారు ప్రముఖ సీనియర్ ఫిజియోథెరపిస్టు, డా.బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ , ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. ప్రసాద్ లాల్ మరియు వారిసతీమణి శ్రీమతి లక్ష్మీప్రసాద్ లాల్, డా. వర్మ, డా.ఎన్విఎస్ రాజు, డాక్టర్ ఎస్కే మూర్తి, కూర్మన్నపాలెం, శ్రీ డి సత్యారావు, శ్రీ గంగవరం గోపి , శ్రీమతి రాధా రమాదేవి, డా. వినయ్ పట్నాయక్ శ్రీ కరకవల నరసింహమూర్తి, శ్రీ కే జగదీష్, శ్రీమతి కళ్యాణి శ్రీమతి జ్యోతి సుధాపూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## గజపతినగరం శిష్టకరణం సంఘ సభ్యుల తో ఛైర్పర్సన్ సమావేశం



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కంటిమహంతి అనూష పట్నాయక్ గారు గజపతినగరంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో గజపతినగరం శిష్టకరణం సంగం సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ పి సందీప్ కుమార్, జనరల్ సెక్రెటరీ శ్రీ బి రామోజీరావు మరియు ఇతర సభ్యులు శ్రీ పి వెంకట్రావు, శ్రీ పి సన్యాసిరావు, శ్రీ మానాపురం వాసుదేవరావు, శ్రీ పి శ్యామలరావు, శ్రీ జె సూర్యారావారు, శ్రీ జి జగన్నాథరావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గారు స్థానిక సమస్యలను భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించుకున్నారు సభ్యులందరి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## ఓబిసికై పోరాటంచేస్తున్న ఐదుకులాల మహాసభ

1-10-2023 ఆదివారంనాడు శ్రీకాకుళంపట్టణంలోని నాగావళి హోటల్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఓబిసి కోసం పోరాడుతున్న ఐదు కులాలయిన శిష్టకరణం, సొండి, కళింగవైశ్య, అరవల మరియు తూర్పుకాపు లకు చెందిన సంఘాల నాయకులు, సభ్యులు వందలాదిగా హాజరయిన ఓబిసి మహాజనసభ జయప్రదంగా జరిగినది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి.వి.యల్ నరసింహారావుగారు హాజరయి వీరి ఓబిసి సాధనకు తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఐదు కులాల రాష్ట్రసంఘ నాయకులతోపాటు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, శ్రీమతి కూరాడ పావని, డా. బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్, శ్రీ పెదపెంకి శ్రీరామ్ కుమార్, శ్రీ ఆరిగతోట తిరుపతిరావు, శ్రీ సదాశివుని రాజమోహన్ పట్నాయక్, శ్రీ బెహరా రామచంద్రరావు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీమతి పోలుమహంతి సాయిసుజాత తదితరులుగా సుమారు 50 మంది శిష్టకరణాలు హాజరయి సభను జయప్రదంచేశారు. అన్ని కులాలవారూ కలిపి సుమారు వెయ్యిమంది హాజరయినారు. తదుపరి మన శిష్టకరణ నాయకులందరూ కలిసి శ్రీ జి.వి.యల్ దుశ్శాలువతో, పుష్పగుచ్ఛాన్నిచ్చి, చక్కని మెమెంటోను అందజేసి ఘనంగా సత్కరించారు.

## శ్రీ గజపతి రావు కు ఘనం గా సన్మానం

లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి 16వ సర్వ సభ్య సమావేశం లో, 25 సంవత్సరములు పైగా సేవలు అందించిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ శెక్రటరీ జనరల్ గా పాతిక సంవత్సరాలు సుదీర్ఘమైన సేవలు అందించిన శ్రీ నాగుమంత్రి గజపతి గారి ని, శ్రీ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమా ని కి శ్రీ జి.వి.ఎల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ డి.హరినాథ్ రాసిన సన్మాన పత్రం బహుకరించారు.







## ఇచ్ఛాపురం శిష్టకరణ సంఘ అభివృద్ధి కి కృషి - జెడ్.పి ఛైర్పర్సన్

ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని శిష్టకరణ సామాజిక తరగతి అభివృద్ధి అన్ని విధాల సహకారం అందిస్తామని జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియ విజయా, నియోజకవర్గంలో పిరియా సాయిరాజ్ తెలిపారు. ఇచ్ఛాపురంపట్టణంలోని సంఘం సమావేశాలకు సరైన స్థలం లేకపోవడంతో చాలా ఇబ్బందులన్నాయని సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ నందిగాం కోటేశ్వరరావు, శ్రీ కళ్లేపల్లి శ్రీనివాసరావులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఆర్థిక, సామాజికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. మున్సిపాలిటి పరిధిలో 150 కుటుంబాల వరకు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలోసంఘం ప్రతినిధులు సర్వశ్రీ ప్రకాశరావు పట్నాయక్, సదాశివుని శ్రీనివాసరావు, కె.ప్రసాద్, రమేష్, మణి, దుర్గాప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## కుల కుటుంబాల గణన సరిగా అయినట్లు చూడమని విజ్ఞప్తి

శిష్టకరణం కుల కుటుంబ సభ్యులు యావన్మందికి హృదయపూర్వక నమస్కారములతో... మీ VSRN ప్రసాద్....

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమగ్ర కుల గణన ఈనెల 21వ తేదీ నుంచి చేస్తున్నామని మంత్రివర్గ నిర్ణయాలను ప్రకటించడం జరిగింది. పూర్తిస్థాయి వివరాలు ఇంకా అందాల్సి ఉంది. కానీ ఈ విషయం మనకెంతో ఆనందించదగ్గ విషయం. ఇక OBC, BC-A., క్యాటగిరీల్లో మన కులాన్ని చేర్చాలంటే మనమంతా నిబద్ధతతో ఈ కులగణనలో పాల్గొనాలని మిమ్మల్ని అందరిని ప్రార్థిస్తున్నాను.

కుల సంఘాలు ఉన్నచోట ఆక్టివ్ పర్సన్స్ కొంతమంది మన కుల కుటుంబాల గణన సరిగా అయినట్లు చూడమని విజ్ఞప్తి.

నాకు తెలిసి ఈ గణన వాలంటీర్లతో గనక చేయిస్తే అతి తక్కువ కాలంలో కంప్లీట్ అవుతుంది. కావున ప్రతి కుటుంబం కుల గణన ఒక ప్రాధాన్యతాంశంగా గుర్తించి పాల్గొనాలని మా విజ్ఞప్తి.

ముఖ్యంగా వారు ఆర్థికపరమైన అంశాలను ప్రస్తావించరని అనుకుంటున్నాము. ఒకవేళ గనుక ఆర్థికపరమైన అంశాలను ప్రస్తావిస్తే మీకున్న ఆర్థిక పరిస్థితులను మాత్రమే తెలియజేయండి. చిన్నపాటి ప్రైవేటు ఉద్యోగాలు చేస్తే దినసరి కూలీలు అని చెప్పండి. Software కంపెనీలలో పనిచేస్తున్న వాళ్లంతా సాఫ్ట్వేర్ ఇంజనీర్లు కాదు, అనేక అనేక రకాలైన ఉద్యోగాలు ఉంటాయి. కావున మీ కుటుంబ సభ్యులను వారి ఉద్యోగాల వివరాలను తెలుసుకొని చెప్పడం మంచిది. లేదా ప్రైవేట్ ఉద్యోగం అని చెప్పండి తప్పులేదు.

మీకున్న ఆస్తులు వివరాల అవసరమైతే మీకు తెలిసినంతగా చెప్పండి.

మీ పిల్లలు పెళ్లయి వేరే చోటు ఉన్న, మీ దగ్గర లేకపోయినా వాళ్ల వివరాలు కూడా, మీ మనుమల వివరాలతో సహితం ఇవ్వండి, అలాగే మీ అన్నదమ్ముల, చిన్నాన్న పెదనాన్న పిల్లలకు కుటుంబాలు ఏ హైదరాబాదులోనో, బెంగళూరులోనో లేదా వేరే ఎక్కడైనా ఏ ప్రదేశం లోనో ఏ ప్రాంతంలో వున్నా వారికి సొంతిల్లు మీ ఊర్లో ఉంటే వారి వివరాలను కూడా సంబంధిత అధికారులకు అందజేయడం వలన ఎక్కడో వలస జీవితం సాగిస్తున్న మనవాళ్ళ వివరాలన్నీ కూడా పూర్తిస్థాయిలో సమాచారాన్ని అందించడానికి, మనం ఎంతో సహకరించిన వాళ్ళం అవుతాం.

ఈ విషయంలో మన కుల సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, ప్రాంతీయ, గ్రామ, వార్డు, లలో గల కుల పెద్దలందరూ మీరే స్వయంగా గాని, మీ తరపున వేరే వారు గాని ఈ ప్రాధాన్యత అంశాన్ని "ప్రధాన అంశంగా" తీసుకొని ఈ మన కుల గణనలో శతశాతం నమోదుకు కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో చాలామంది మన కులాన్ని పట్నాయక్ అని, కరణం అని, రకరకాలుగా ప్రాంతాలను బట్టి పలుకుతుంటారు. కానీ ఈ కుల గణన విషయంలో మన కులం పేరు " శిష్టకరణం " అని మాత్రమే దయచేసి చెప్పండి. కొంతమంది కులాంతర, మతాంతర వివాహాలు చేసుకుని మన కుల సమాజంలో ఉన్న యావన్మంది మన కులం పేరు శిష్టకరణం అని చెప్పేటట్లు, మీ ఇంటి పెద్దలు ప్రతి ఒక్కరూ పేరుపేరునా కృషి చేసి మీ మీ కుటుంబ సభ్యులకు, మీ చుట్టాలకు, వియ్యంకులకు, ప్రతి ఒక్కరికి తెలియ[illegible] మీ కుటుంబ సభ్యులు స్వగ్రామాలలో అమ్మానాన్నలో, నానమ్మ తాతయ్యో, అమ్మమ్మ తాతగారో, పెదనాన్న దొడ్డమ్మో, ఇలా ఎవరైనా పెద్దవాళ్ళు మీ సొంత ఊర్లో ఉంటే వారికి మీ పూర్తి పేర్లు మీ వివరాలు వాట్సాప్ మెసేజ్ ల ద్వారా గాని, ఆ విధిలో మీ దగ్గర చదువుకున్న వారికి గాని, మీకు తెలిసిన వారు గాని ఉంటే వారికి ఫోన్ చేసి మీ కుటుంబ సభ్యుల వివరాలు ఒక పేపర్ మీద రాయించి మీ కుటుంబ పెద్దలకు అందేటట్లు చేయండి. వారు తప్పకుండా ఈ సమగ్ర కులగనన చేసే అధికారికి అందజేయగలుగుతారు. కుల పెద్దలందరికీ పేరుపేరునా మా విజ్ఞప్తి ఏమిటంటే మీవంటి పెద్దలందరూ సహకరించ ప్రార్థన.. వాడొచ్చాడనో, రాలేదనో, నాకు ఆడు చెప్పలేదనో, అవతలోడికి తల తిక్కనో, మొన్న కనిపిస్తే పలకలేదనో, నేను తీసుకెళ్లిన సంబంధం ఆడు చేసుకోలేదనో, నాకంటే ఎక్కువ ప్రెస్టేజ్ ఫీలవుతున్నాడు అనో, వాడికి అవసరం వస్తే గాని నా దగ్గరకి రాడనో, క్యాస్ట్ వాళ్ళు ఎవరితో మాట్లాడనో, వాళ్ల పిల్లలు కులాంతర వివాహాలు చేసుకున్నారనో ఇలా ఎటువంటి మిస్ అండర్స్టాండింగ్స్ లేకుండా కుల పెద్దగా మీరే స్వయంగా గాని, మీ తరపున పని చేయగల మన కుల బంధువులు, ఆత్మీయులు, నాయకులు శతశాతం కృషిచేసి సన్నద్ధులై పాల్గొనాలని ఈ కార్యక్రమంలో ఆటంకాలు లేకుండా మన కుల దేవతలైన గుర్రప్ప మనకు సహకరించాలని కోరుకుంటూ... మీ అందరికీ హృదయ పూర్వక నమస్కారాలు. తెలియజేస్తూ....

మీ

*వాండ్రంగి సీతారామ నాగేంద్ర ప్రసాద్ (VSRN)*
*సంతఉరిటి / టెక్కలి*

## సేవకు మారుపేరు కూర్మన్నపాలెం అసోసియేషన్ - యూ.జె.ఎం.





తనతో పాటు తనతో ఉన్న ఇతరులు కూడా అభివృద్ధి చెందే విధంగా చేయటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని రాష్ట్ర మైట్రో రైలు కార్పొరేషన్ లిమిటేడ్ మేనేజింగ్ డైరెక్టర్ యు.జె.ఎం రావు అన్నారు. కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. నేటి కాలంలో స్వార్ధం వీడి సమాజసేవే అని జీవించాలని, ఇందుకు కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ నిదర్శనమన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపటే కార్యక్రమాలు ఇతర అసోసియేషన్లకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. విద్య, వైద్యం, పేదలకు సహాయం చేటయంలో ముందుకు రావటం మంచి విషయమన్నారు. శిష్టకరణాలకు ఓబీసీ సాధనే లక్ష్యంగా ముందుకు సాగటం జరుగుతుందని, త్వరలోనే సాధ్యపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర శిష్టకరణ ప్రధానకార్యదర్శి శ్రీ ఆరికతోటచంద్రమౌళి మట్లాడుతూ శిష్టకరణల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ డి.సత్యారావు మాట్లాడుతూ సభ్యుల సహాకారంలో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ ని, వీటిని మరింత విస్తరిస్తామన్నారు. అధ్యక్షుడు పీ.ఎస్.వీ.ఎన్ గోపాల్ మాట్లాడుతూ సభ్యులంతా ఒక త్రాటిపై ఉండి చేసే కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని, కూర్మన్నపాలెం అసోసియేషన్ అంటే సేవకు మారుపేరుగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా యు.జె.ఎం రావును సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు సర్వ శ్రీ డబ్బీరు గురునాధరావు, శేఖరమంత్రి శ్రీనివాసరావు, కె.రవీంద్ర, బాబు పట్నాయక్, జె.సూర్యప్రకాష్, మానాపురం శివాజీ పట్నాయక్, ఉర్లం పస్రాద్, బగ్గం శ్రీనివానస పట్నాయక్, బీ.వీ.ఎం కృష్ణా, మంత్రి నత్యారావు, కె.ప్రసాద్, కె రామచంధద్రరావు, శ్రీమతి జె.రమాకుమారి, శ్రీమతి శేఖరమంత్రి వరలక్ష్మి, శ్రీమతి ఉమామహేశ్వరి,శ్రీమతి కళ్యాణి, శ్రీ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

అనంతరం వృద్ధులకు, వికలాంగులకు వసాలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

## చంద్రబోస్ చేతికి బాసంగి సురేష్ 'కవితా చిత్రమ్'





ఖతార్ ఆంధ్ర కళావేదిక అక్టోబర్ 13 న నిర్వహించిన దసరా సంబరాలలో ఆస్కార్ అవార్డ్ గ్రహీత ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాసంగి సురేష్ 'కవితా చిత్రమ్' కవితల పుస్తకాన్ని చంద్రబోస్ కి శ్రీ బాసంగి సురేష్ సోదరుడుశ్రీ బాసంగి కిరణ్ కుమార్, శ్రీసుధ దంపతులు అందచేశారు. ప్రముఖ నటులు, రచయిత తనికెళ్ల భరణిగారు ముందు మాట వ్రాసిన కవితా చిత్రమ్ పుస్తకం చూసి చంద్రబోస్ గారు రచయితను అభినందించారని ఆంధ్ర కళావేదిక సాంస్కృతిక కార్యదర్శి శ్రీసుధ తెలియచేసారు.

దీనిపై స్పందిస్తూ రచయిత శ్రీ బాసంగి సురేష్ చంద్రబోస్ ని హైదరాబాద్ లో అనుకోకుండా కలిసిన కారణంగా అప్పుడుతాను అందచేయలేకపోయాననీ, ఇప్పుడు ఖతార్ లో జరిగిన దసరా సంబరాల వేదికగా 'కవితా చిత్రమ్' పుస్తకాన్ని నా అభిమాన రచయిత చంద్రబోస్ కి అందచేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.

# సౌభ్రాతృత్వ పుట — మహారాష్ట్ర



## SKA నాగ్‌పూర్ ద్వారా 3వ వ్యవస్థాపక దినోత్సవం

శిష్టకరణం అసోసియేషన్ నాగ్‌పూర్ మహారాష్ట్ర 18.10.2023న మోతీబాగ్ నాగ్‌పూర్‌లో ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు 3వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నిర్వహించింది. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అధ్యయి శ్రీ డి. కృష్ణ కుమార్ అధ్యక్షులు, శ్రీ రమేష్ పట్నాయక్ కార్యదర్శి, శ్రీ పి శ్రీనివాస్ కోశాధికారి, శ్రీమతి. శైలజ, శ్రీ V M M పట్నాయక్, శ్రీ K R M పట్నాయక్, శ్రీ M ప్రసాద్, శ్రీ గురునాథ్ పట్నాయక్, శ్రీ సుధాకర్ పట్నాయక్ మరియు డాక్టర్ మంగళ్ గౌరి. కార్యక్రమ వ్యాఖ్యాత శ్రీ పి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేసారు, అనంతరం విందు జరిగింది.



+ఐఓఎఫ్ఎస్ యూపీఎస్సీ 2000 బ్యాచ్ అదనపు జనరల్ మేనేజర్ గా 13.10.2023న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నాగ్పూర్ లో చేరిన కొత్త సభ్యులు శ్రీమతి సుజాత, శ్రీ బి. వెంకట్రావులకు సన్మానం.




+ఎస్.ఇ.సి. రైల్వే నాగపూర్ డివిజన్ నుండి సీనియర్ గార్డు (ప్రస్తుతం రూపాంతరం రైలు మేనేజర్) గా పదవీ విరమణ చేసిన శ్రీమతి మరియు శ్రీ బి.కె.పట్నాయక్ లకు సన్మానం.




+ఇటీవలే నాగ్ పూర్ కు బదిలీ అయిన కొత్త సభ్యుడు శ్రీ బాబుకు అభినందనలు. ఎస్.కే.ఏ నాగ్ పూర్ కమ్యూనిటీ సభ్యులందరికీ శ్రీబాబు కృతజ్ఞతలు తెలిపారు.




+ డయాస్ పై గ్రూప్ ఫోటో - నాగపూర్ కు బదిలీ అయి, శిష్టకరణం అసోసియేషన్ నాగ్ పూర్ సభ్యులుగా చేరిన రెండు కొత్త కుటుంబాలతో.

















+ఫంక్షన్ ను ఆస్వాదిస్తున్నకమ్యూనిటీ సభ్యులు.

+రైల్వే సేవల తరువాత నాగ్పూర్ లోని ఎస్.ఇ.సి. రైల్వే సీనియర్ ట్రైన్ మేనేజర్ గా 31.3.2023 న పదవీ విరమణ చేసిన శ్రీ బి.కె. పట్నాయక్ కు సన్మానం.

**ప్రసంగకర్తలు:** అధ్యక్షుడు డి.కృష్ణకుమార్, కార్యదర్శి శ్రీ రమేష్ పట్నాయక్, ప్రోగ్రాం యాంకర్ - శ్రీ పి. శ్రీనివాస్, శ్రీ ఉదయ్ పట్నాయక్ సీనియర్ మెంబర్ & మెంటార్, శ్రీ బి.వి.రావు ఐ.ఒ.ఎఫ్.ఎస్, శ్రీ బి.కె.పట్నాయక్,

కొత్త సభ్యులు - శ్రీ బాబు, & శ్రీమతి బి.సుజాతారావు





# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్



## తిలక్ భారతి పాఠశాలకు 8 బంగారు పతకాలు

ఛత్తీస్ గఢ్ లోని దుర్గ్ లో జరిగిన 23వ ఎస్ జీఎఫ్ ఐ రాష్ట్రస్థాయి ఇంటర్ స్కూల్ పోటీల్లో 'యోగాసన' విభాగంలో రాయ్ పూర్ లోని తిలక్ భారతి పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు అండర్ -14, అండర్ -17, అండర్ -19 విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు.

పాఠశాల చైర్ పర్సన్ రాజకుమారి పాత్ర, ప్రిన్సిపాల్ ఆర్తి పట్నాయక్ మన శిష్టకరణం సామాజిక వర్గానికి చెందినవారు కావడం గమనార్హం.




# సౌభ్రాతృత్వ పుట — ఏ.ఐ.పి.ఎస్.కే.ఏ

## సాహిత్య వేదిక, వనితా వేదికల కార్యక్రమ అవలోకనం

### "పొర్లోసు అంబిలా"

"పోలాల అమావాస్య" పోలేరమ్మ పూజాదినం
ప్రాచీన పండుగలలో అమ్మవారి వైభవం
శిష్టకరణ జాతివారి వారసత్వ ఉత్సవం
దీక్షాకంకణధారియై కత్తి పట్టని శిష్టాచారం
తొక్కతీయక చేతితో ముక్కలు చేసే ఆచారం
పలురకాల కూరగాయల పరమపవిత్ర ప్రసాదం
కట్టెలపొయ్యిపై మట్టికుండలో మేలిమి వంటకం
నోరూరించు రుచుల పోషకాహార సమతుల్యం
"పొర్లోసు అంబిలా" మరో పేరు దప్పళం
బంధుమిత్ర సహిత వ్రతకథా శ్రవణం
ఘుమఘుమల పులుసు అమ్మవారికి నైవేద్యం
ఎన్నో రోజులు కుండలో నిల్వవుండే సామర్థ్యం
రోజురోజుకూ రుచి మరింత పెరిగే విచిత్రం
ఆయుర్వేద విధాన దినుసులన్ని చేరు దప్పళం
ఆయురారోగ్యం వృద్ధి చెందు దివ్య ఆశీర్వాదం.

















# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## చిత్ర కవితలు









మన గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. రాత్రి 8 గం:లకు ముగించబడుతుంది. ఈలోగా సభ్య కవులు చిత్రాన్ని చూసి మంచి కవితలు రాసి పంపించగలరు. 10 లైన్స్ మించకుండా, చిత్రంపై మినికవితలు, అర్థవంతమైన పదాలతో ఎక్కువ భావాన్ని ఇచ్చే టట్టు రాయండి. (వ్యాసాలు రాసేటట్టు కాకుండ.)

అభినందనల వెల్లువ ఈ కార్యక్రమము ముగిసిన తరువాతనే చెప్పండి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు, అడ్మిన్స్ బృందం*
*కలం స్నేహితులు కళావేదిక*

(2023 అక్టోబర్ నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.)

## శ్రీమతి ఉమా గాంధీ కు సహృదయ సాహితీ సేవా సంస్థ చే సన్మానం



తేదీ 15-10-23న సహృదయ సాహితీ సేవా సంస్థ అధ్యక్షులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి చిన సూర్యనారాయణ మరియు కార్యవర్గ సభ్యులు డా. కె.వి.యస్. మూర్తిగారు ఆత్మీయ సమ్మేళనంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలైన శ్రీమతి డా. మురహరరావు ఉమాగాంధి ని ఘనంగా సన్మానించారు.

## తెలుగు వెలుగు సాహిత్య వేదిక చే "దేవితత్వం పాడుదమా" పుస్తక ముద్రణ

తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 123వ అంతర్జాల కవితా సమ్మేళనంలో భాగంగా తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన సలహాదారులు, కృతికర్త, కీలకోపన్యాసకులు శ్రీ కిలపర్తి దాలి నాయుడు మాస్టారు గారు ఇచ్చిన "దేవితత్వం పాడుదమా" అంశంపై కవులు రచయితలు అద్భుతమైన సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. ఆధ్యాత్మిక అమృతవాహినిని తమ కలాలతో ప్రవహింపజేశారు. దేవితత్వాన్ని, ఆదిపరాశక్తి అపురూప రూపాలను దృశ్యకావ్యాలుగా పది చిత్రణ చేశారు. అలతి అలతి పదాలతో అమ్మవారికి అధ్భుతమైన నీరాజనాలు పలికారు. కవులందరిచే విరచించబడిన అరుదైన సాహిత్యాన్ని సంకలనం చేసేందుకు తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందనటానికి ఈ కవితా సంకలనమే ఓ నిదర్శనం.



తెలుగు వెలుగు సాహిత్య వేదిక చేస్తున్న సాహిత్య సేవా యజ్ఞంలో దేవితత్వం పాడుదమా అనే ఈ పుస్తకం 50వ సంకలనంగా సాహిత్య లోకానికి అందిస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తూ.. ఈ గ్రంథ ముద్రణలో మాకు సహాయ, సహకారాలను అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను..

*- మోటూరి నారాయణరావు*
*జాతీయ ప్రధాన కార్యదర్శి -తెలుగు వెలుగు సాహిత్య వేదిక*

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## శిష్టకరణ కవుల కు ప్రశంసాపత్రాలు, సన్మానాలు

1. విశాఖపట్నంకు చెందిన మన శిష్టకరణ కవులు డా. పి సింహాచలం ఉరఫ్ లయన్ శివాజీ పట్నాయక్ శ్రీశ్రీ కళావేదిక వారు ఇటీవల, 'అమ్మనాన్న ఓ వృద్ధాశ్రమం' అనే అంశంపై నిర్వహించిన పోటీలో పాల్గొని చక్కనికవిత రాసిన సందర్భంగా ప్రశంసాపత్రం తో సత్కరించారు. మన శిష్టకరణాల సాహితీవేత్త అయిన వీరికి అభినందనలు




2. నరసన్నపేటకుచెందిన మన శిష్టకరణ కవులు శ్రీ ఉదండ్రావు రమణబాబు గారు హైదరాబాదు కవుల కలంస్నేహం గ్రూపులో సభ్యులుగా చేరి 500 పైగా కవితలు రాసిన సందర్భంగా 8-10-2023 నాడు ప్రతిష్ఠాత్మకమైన కలంరత్న బిరుదునిచ్చి సత్కరించారు. మన శిష్టకరణాల కలం వీరులయిన వీరికి అభినందనలు





3. ఒడిషా సిమిలిగుడ కుచెందిన మన శిష్టకరణ కవులు శ్రీ టి.పి.ఆర్ పట్నాయక్ (తుంబలి పట్టాభి సీతారామయ్య పట్నాయక్ ) గారు శ్రీశ్రీ కళావేదిక వారు ఇటీవల, "అమ్మనాన్న ఓ వృద్ధాశ్రమం" అనే అంశంపై నిర్వహించిన పోటీలో పాల్గొని చక్కనికవిత రాసిన సందర్భంగా ప్రశంసాపత్రం తో సత్కరించారు.




4. డా. డబ్బీరు శ్రీకాంత్ గారు 3-10-2023 నాడు హైదరాబాదులో త్యాగరాయ గానసభ వేదికగా జరిగిన ఆలూరి కల్చరల్ & సోషల్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ వారి 21వ వార్షికోత్సవ సంబరాలులో గుఱ్ఱం జాషువా జయంతి సందర్భంగా నిర్వహించిన "గుఱ్ఱం జాషువా జాతీయ సాహితీ కళాసేవా ప్రతిభా పురస్కారాలు -2023" లో వీరు చేసిన సాహితీ సేవను గుర్తించి ప్రదానంచేసిన ప్రత్యేక "జ్ఞాపిక" మరియు "ప్రశంసా పత్రం" ను ఆహూతుల సమక్షంలో అందుకున్నారు




5. గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారిచే అబ్దుల్ కలాం జయంతి పురస్కార జాతీయ అవార్డ్స్ 20 23 శ్రీ డబ్బీరు శ్రీకాంత్ కు అంద చేయడం జరిగినది అయినది.




6. బొబ్బిలిలో రచనా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన గురుబ్రహ్మ సంకలనం ఆవిష్కరణ కార్యక్రమ వేదికపై తిరుమలరావును ఘనంగా సన్మానించారు. తిరుమలరావు రచించిన గురుసాక్షాత్ పరబ్రహ్మ అను కవిత స్థానం పొందింది.




7. రాయపూర్ వాస్తవ్యులు మన శిష్టకరణ కవులు అయిన శ్రీ డబ్బీరు ప్రభాకర్ 15-10 నాడు బొబ్బిలి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో రచనాసమాఖ్య, బొబ్బిలి వారి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో వారు రాసిన కవిత నా గురువంటే జాతీయ ఉపాధ్యాయ కవితా సంకలనం గురుబ్రహ్మ పుస్తకంలో చోటుచేసుకున్నందుకు ప్రశంసా పత్రము ను బొబ్బిలిరాజాగారి చేతుల మీదుగా అందుకున్నారు.




8. కవి శ్రీ కరకవలస ఉపేంద్ర రావు కు బొబ్బిలిలో ఉత్తమ గురువుల గురుబ్రహ్మ పుస్తక సత్కారం.



9. 2023 సం. దసరా సాహితీ సంబరాలలో భాగంగా త్యాగరాయ గానసభ కళాక్షేత్రం హైదరాబాద్ లో శ్రీ డబ్బీరు వెంకట రమణ మూర్తి (శరత్కావి) కవితాక్షరాలకు ప్రశంసలు సన్మానం. ఆ సందర్భంలో సభావేదికపై ముఖ్య అతిథి సరస్వతీ ఉపాసకులు శ్రీ దైవజ్ఞశర్మ గారితో శరత్కవి.



10) ఆధ్యాత్మిక తరంగిణి పుస్తకావిష్కరణ. "భాగవతం-భక్తితత్వం" శేఖరమంత్రి ప్రభాకర్, రచనలు ఉన్నాయి. ఈ ప్రవంగాలు ఆగస్టు నెలలో లలితా పీఠం విశాఖపట్నం లో చేసినవి. ఆవిష్కరణ పూజ్యశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహా స్వామి వారి అమృత హస్తాల తో 28-9-23న లలితా పీఠం విశాఖపట్నం లో జరిగింది.



11) విశాఖపట్నం లో హిందీ సాహిత్య భారతి ఆంధ్రప్రదేశ్ శాఖ వారి సన్మానం 25-9-2023. అందుకుంటున్న శేఖరమంత్రి ప్రభాకర్. చిత్రంలో సాహిత్య పరిషత్ జాతీయ అధ్యక్షుడు రవీంద్ర జైన్ తదితరులు.



# వ్యవస్థాపక సీమ

## RVR కన్వెన్షన్ సెంటర్ - విశాఖపట్నంలో ఒక ప్రధాన వేదిక




విశాఖపట్నం నడిబొడ్డున RVR కన్వెన్షన్ సెంటర్ ఉంది, సాంప్రదాయ వివాహాలు మరియు కార్పొరేట్ ఈవెంట్‌లకు అనువైన వేదిక. దాని వైభవం మరియు మనోజ్ఞతకు ప్రసిద్ధి చెందిన RVR కన్వెన్షన్ సెంటర్ చక్కదనం, విశేషమైన అలంకరణ, మరపురాని క్షణాలు మరియు అసాధారణ వివాహ వేడుకల యొక్క ముఖ్య లక్షణంగా మారింది. ప్రతి ఈవెంట్‌ను నిజంగా అసాధారణంగా మరియు మరపురానిదిగా చేయాలనే నిబద్ధతతో, ప్రతి అతిథికి ఆనందాన్ని కలిగించే అత్యుత్తమ నాణ్యత సాంప్రదాయ వంటకాలను అందించడంలో ఈ సెంటర్ గర్విస్తుంది.

విశాఖపట్నంలో ఒక సెంట్రల్ ఒయాసిస్: ఈ సెంటర్ చుట్టూ కీలకమైన చిహ్నాలు ఉన్నాయి: తూర్పున- RK బీచ్ రోడ్ మరియు నోవాటెల్; పశ్చిమాన హోటల్ గ్రీన్ పార్క్; దక్షిణాన జగదాంబ జంక్షన్; మరియు ఉత్తరాన సిరిపురం మరియు వాల్తెయిర్ క్లబ్. ఈ వ్యూహాత్మక స్థానం అతిథులందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చేస్తుంది మరియు 7-నక్షత్రాల హోటల్ సౌకర్యాలను అందిస్తుంది. దీని కేంద్ర స్థానం, విశాఖపట్నం విమానాశ్రయం నుండి 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది వివిధ రవాణా ఎంపికల ద్వారా సులభంగా చేరుకోవచ్చు. ఈ వేదిక అనేక రకాల ఈవెంట్‌లు మరియు వివిధ కార్పొరేట్ మరియు సామాజిక సందర్భాలకు అనువైన ప్రదేశంగా పనిచేస్తుంది. అత్యున్నత స్థాయి మౌలిక సదుపాయాలు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు, పుష్కలమైన పార్కింగ్ సౌకర్యాలు మరియు అతిథి సంతృప్తి కోసం నిబద్ధతతో, RVR కన్వెన్షన్ సెంటర్ విశాఖపట్నంలో ఈవెంట్‌లను నిర్వహించే వారికి అంతిమ ఎంపికగా నిలుస్తుంది. లక్ష్మీ నారాయణ గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ RV రమణ మూర్తి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ Mr. R అఖిల్ ఈ అద్భుతమైన కన్వెన్షన్ సెంటర్ వెనుక దూరదృష్టి గల మనస్సులు. మిస్టర్ అఖిల్ యువ పారిశ్రామికవేత్త 2022 కోసం నేషనల్ అచీవర్స్ అవార్డును అందుకున్నారు. వారి అంకితభావంతో కూడిన బృందం ప్రతి వివరాలు దోషరహితంగా అమలు చేయబడేలా చూస్తుంది, ఫలితంగా మరపురాని సంఘటనలు జరుగుతాయి. ఆర్థిక స్తోమతపై నిబద్ధతతో కేంద్రాన్ని ప్రత్యేకంగా నిలబెట్టింది. ఇది అన్ని వర్గాల ప్రజలను అందిస్తుంది, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా ప్రపంచ స్థాయి ఈవెంట్ అనుభవాలను నిర్ధారిస్తుంది.

అపూర్వమైన అనుభవం: అతిథులు ఒక రోజు లేదా అనేక రాత్రుల కోసం ఇండోర్, అవుట్‌డోర్ లేదా కంబైన్డ్ సెట్టింగ్‌ల నుండి ఎంచుకోవచ్చు. ఈ స్థాపన అద్భుతమైన విందులు, అందమైన తోటలు, దోషరహిత ఈవెంట్ ప్రణాళిక, పాక నైపుణ్యం మరియు అంతులేని అధునాతనతను కలిగి ఉంది. "మీరు ఇండోర్ లేదా అవుట్‌డోర్ వేదికను కోరుకున్నా, RVR సరైన సెట్టింగ్‌ను అందిస్తుంది. మా ఖచ్చితమైన ప్రణాళిక, పాక నైపుణ్యం మరియు అంకితభావంతో కూడిన బృందం ప్రతి వివరాలు దోషపూరితంగా అమలు చేయబడేలా నిర్ధారిస్తుంది," అని లక్ష్మీ నారాయణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ డాక్టర్ RV రమణ మూర్తి చెప్పారు. విజన్ ఈ అద్భుతమైన కన్వెన్షన్ సెంటర్‌కు ప్రాణం పోసింది.

విజయం వెనుక దార్శనికుడు: ఆంధ్రప్రదేశ్‌లోని బొబ్బిలికి చెందిన డాక్టర్ ఆర్‌వి రమణ మూర్తి 1996లో తన వ్యవస్థాపక ప్రయాణాన్ని ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో జన్మించిన ఆయన వ్యాపార రంగంలోనే కాకుండా బహుముఖ వ్యక్తిగా ఎదిగారు. క్రీడలు మరియు సామాజిక అభివృద్ధిలో. వ్యాపారం, లా మరియు కామర్స్‌లో మాస్టర్స్‌తో సహా అనేక డిగ్రీలు మరియు ప్రశంసలతో ఆయుధాలు కలిగి ఉన్న అతని ప్రయాణం స్థితిస్థాపకత మరియు ఆవిష్కరణలతో గుర్తించబడింది. ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వంలో లక్ష్మీ నారాయణ గ్రూప్ ఆఫ్ కంపెనీలు అభివృద్ధి చెందాయి. సమ్మేళనం నిర్మాణం, రియల్ ఎస్టేట్, IT సొల్యూషన్స్, వ్యవసాయం మరియు లగ్జరీ కార్ సేవలతో సహా విభిన్న వెంచర్‌లను కలిగి ఉంటుంది.

అవార్డులు మరియు ప్రశంసలు: డాక్టర్ మూర్తి యొక్క కనికరంలేని శ్రేష్ఠత అతనిని అనేక ప్రశంసలను సంపాదించిపెట్టింది. పారిశ్రామిక అభివృద్ధి కోసం ఇండియన్ లీడర్‌షిప్ అవార్డు (2010), గోల్డ్ మెడల్‌తో కూడిన భారత్ గౌరవ్ అవార్డు (2011), మరియు ఇంటర్నేషనల్ ఇంటెలెక్చువల్ డెవలప్‌మెంట్ అవార్డు (2011) వంటి ప్రముఖ గుర్తింపులు ఉన్నాయి. అదనంగా, అతను 2013లో డాక్టర్స్ ఆఫ్ ఆనర్స్ (బిజినెస్ మేనేజ్‌మెంట్)తో సత్కరించబడ్డాడు. అతను ఎకనామిక్ టైమ్స్ లీడర్స్ ఆఫ్ టుమారో అవార్డ్ (2013)కి కూడా నామినేట్ అయ్యాడు, న్యూయార్క్‌లో ఇంటర్నేషనల్ అచీవర్స్ అవార్డ్ (2016) అందుకున్నాడు మరియు క్రియేటివ్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డును అందుకున్నాడు. ET ఎక్సలెన్స్ AP ద్వారా సంవత్సరం.

ISO సర్టిఫికేషన్‌లతో పరిశ్రమను ఏర్పాటు చేయడం: తక్కువ వ్యవధిలో, RVR కన్వెన్షన్ సెంటర్ రెండు ప్రతిష్ఠాత్మక ISO ప్రమాణపత్రాలను అందజేయడం ద్వారా పరిశ్రమ గుర్తింపును సాధించింది: ISO 9001: 2015 మరియు ISO 22000:2018. ఈ ధృవీకరణలు నాణ్యత మరియు ఆహార భద్రత పట్ల కేంద్రం యొక్క అచంచలమైన నిబద్ధతను నొక్కిచెబుతున్నాయి, విశాఖపట్నంలో ఒక ప్రధాన ఈవెంట్ వేదికగా దాని ఖ్యాతిని మరింత మెరుగుపరుస్తాయి.

మరిన్ని వివరాల కోసం సంప్రదించండి చిరునామా:
1-12/ 1, D.NO. 11-84/ 3/ 1,2,3,14,
నౌరోజీ రోడ్, దస్పల్లా హిల్స్,
విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ 530002
మొబైల్: 089779 33192 వెబ్: www.rvrconventions.com

## విమెన్స్ హాస్టల్ ప్రారంభం




విశాఖపట్నం యమ్ వి పి కాలనీ లో విమెన్స్ హాస్టల్ ప్రారంభం. వర్కింగ్ విమెన్, కాలేజీ మరియు యూనివర్సిటీ విద్యార్థినులు, డే స్కాలర్స్ ఈ హాస్టల్ లో ఉండవచ్చును. ఈ హాస్టల్ నిర్వహిస్తున్న వారు మన శిష్టకరణ బిజినెస్ మేన్ శ్రీ రాజాం వెంకటేష్. వారి సతీమణి గారి పర్యవేక్షణలో నిర్వహించబడుతోంది. అందుబాటులో ఉండేనెలవారీ ఛార్జీలతోనే బ్రేక్ ఫాస్టు, లంచ్ అండ్ డిన్నర్ తోకూడా ఏసి, నాన్ ఏసి రూమ్ లు అద్దెకివ్వబడును. వివరాలకు ఈ ప్రకటనలో ఉన్న ఫోన్ నెంబర్లకు కాల్ చేయండి:

9912087899, 8072737627

# ప్రతిభాస్థలి

## నిమ్మకాయల తో సైకత శిల్పం

ఇసుక కళాకారుడు సుదర్శన్ పట్నాయక్ 5,000 కంటే ఎక్కువ నిమ్మకాయలను ఉపయోగించి దుర్గామాత యొక్క ఇసుక శిల్పాన్ని రూపొందించారు .



# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | ఆశా |
| ఇంటిపేరు | రేగులవలస |
| తండ్రి పేరు | ఆర్.నాగేశ్వరరావు |
| గోత్రం | భరత్వాజ్ |
| పుట్టిన తేది | 8-Jun-1996 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి బ్రాడ్ రిడ్జ్ ఫైనాన్షియల్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | బిటెక్, హైదరాబాద్, |

| | |
|---|---|
| పేరు | స్వాతి |
| ఇంటిపేరు | కరకవలస |
| తండ్రి పేరు | కె.గోవిందరావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 29-Apr-1999 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సింధుష |
| ఇంటిపేరు | మెడపల్లి |
| తండ్రి పేరు | ఎం.రవి మురళి మూర్తి |
| గోత్రం | భరత్వాజ్ |
| పుట్టిన తేది | 20-Jun-1995 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 5" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BBA, CMA COST |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | శ్రీకర్ |
| ఇంటిపేరు | పోతుమాహంతి |
| తండ్రి పేరు | పి.నారాయణ |
| గోత్రం | శ్రీవాస్తవ |
| పుట్టిన తేది | 15-Nov-1995 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 9" |
| రంగు | |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | పూణే |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | కేదార్ నాథ్ |
| ఇంటిపేరు | కరకవలస |
| తండ్రి పేరు | కె.నాగేశ్వరరావు |
| గోత్రం | గౌతమాశ్య |
| పుట్టిన తేది | 24-Jul-1987 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి అడిడాస్ |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | కట్నం వద్దు, 10వ క్లాస్ పైన, DOB- 88-93 |

| | |
|---|---|
| పేరు | శిబర్నరావ్ పట్నాయక్ |
| ఇంటిపేరు | వెంకుమాహంతి |
| తండ్రి పేరు | వి.భర్నారావు పట్నాయక్ |
| గోత్రం | నాగంగరేశ్వర |
| పుట్టిన తేది | 4-Feb-1987 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 4" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి విశాల్ మెగా మార్ట్ |
| పనిచేసే స్థలం | బెరుంపూర్, ఒరిసా |
| విద్యార్హత | BA |
| ప్రాధాన్యత | DOB- 89-93, 10వ క్లాస్ పైన, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | విజయ్ శ్రీనివాస్ |
| ఇంటిపేరు | బుడుమూరు |
| తండ్రి పేరు | బి.శివప్రసాద్ |
| గోత్రం | కస్యాప |
| పుట్టిన తేది | 22-Jun-1988 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి వ్యాపార నేవీ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | వైజాగ్, విజయనగరం |

| | |
|---|---|
| పేరు | పవన్ కుమార్ |
| ఇంటిపేరు | బగ్గాం |
| తండ్రి పేరు | బి.వి.ఆర్.మూర్తి |
| గోత్రం | ఆత్రేయా |
| పుట్టిన తేది | 9-Jan-1994 |
| నక్షత్రం | శ్లేష |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి SVR కో. |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | DIPLOMA |
| ప్రాధాన్యత | |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# ఆరోగ్యమస్తు

## ప్రపంచ మధుమేహ దినం (నవంబరు 14) పై అవగాహన - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

చాపకింద నీరులా నిశ్శబ్దంగా శరీరాన్ని చుట్టూ పెట్టి స్తూ చివరికి మొత్తం శరీరాన్ని వ్యాధుల కుంపటిలా గా మార్చే జీవితకాల జబ్బు మధుమేహం. ఈ జబ్బు వచ్చిన తర్వాత శేష జీవితమంతా దాన్ని అదుపులో ఉంచుకోవడం కోసం అష్టకష్టాలు పడాలి. మధుమేహాన్ని అదుపులో ఉంచడం తప్ప మరొక పరిష్కారం లేదు. ఒంట్లో షుగరు అదుపు తప్పితే అది మన తలవెంట్రుక మొదలు కాలిగోటి వరకూ అన్ని అవయవాల పై దాడి చేయను. మధుమేహం స్వతహాగా ఒక వ్యాధి కాదు, ఎన్నో వ్యాధులకు మూలం. శరీరంలో దుర్భేద్యమైన రక్షణ వ్యవస్థను సైతం అతలాకుతలం చేస్తుంది. కళ్ళు మొదలుకొని మూత్రపిండాల వరకు ఇలా అన్ని అవయవాలను దెబ్బ తింటాయి. అసలు మధుమేహం అంటే ఏమిటి - అనగా ఇన్సులిన్ హార్మోను తగినంత ఏర్పడక వచ్చే వ్యాధి ఇది. ఈ హార్మోను పాంక్రియాస్ అనే గ్రంథి ద్వారా ఉత్పత్తి అగును. హార్మోనుల అసమతుల్యత ఏర్పడి తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాక రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిరంతరంగా పెరిగినట్లు చేసి డయాబెటిస్ కు దారితీయును. ఈ డయాబెటిస్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన దీర్ఘకాలపు వ్యాధి. పిల్లల్లో వచ్చు డయాబెటిస్ను జువెనైల్ డయాబెటిస్ అని, గర్భిణీ స్త్రీలలో వచ్చు డయాబెటిస్ను జస్ట్ షనల్ డయాబెటిస్ అని అంటారు.

కారణాలు ఏమనగా - జన్యుపరమైన కారణాల వలన కుటుంబంలో అందరికీ ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ, ధూమపానం మద్యపానం వలన, ఊబకాయం వలన, కొన్ని దేశాలలో చిన్న పిల్లల్లో కూడా మరియు మన దేశంలో కూడా కనిపిస్తుంది. పెద్దలను శారీరక శ్రమ తగ్గి అధిక కేలరీలు ఉన్న ఆహారం తీసుకోవడం మొదలైనవి.

లక్షణాలు ఏమనగా - అధిక దాహం, అధిక మూత్ర విసర్జన ముఖ్యంగా రాత్రి సమయాల్లో, అధిక ఆకలి, అలసిపోవడం, కంటి చూపు మసకబారడం, మూత్రపిండాలు వ్యాధులు రావడం ఈ వ్యాధి ఉన్నవారికి గాయాలు త్వరగా మానవు.

నివారణ చికిత్స ఏమనగా - ఈ వ్యాధిని నివారించడం, నిరోధించడం రెండు అసాధ్యమే. ఖచ్చితంగా ఆహార నియమాలు పాటించి వ్యాయామం చేయడం వల్ల కేలరీలు ఖర్చు అయ్యి బరువు తగ్గడమే కాక కొవ్వుశాతం తగ్గును, స్వీట్స్ పంచదార బెల్లం మొదలగునవి తినకూడదు, వేయించిన ఆహార పదార్థాలు తినకూడదు, కాఫీ టీలు సుగర్ వేసుకోరాదు, ఆహారంలో ఉప్పు తగ్గించాలి, ప్రాథమిక దశలోనే వైద్యుని సంప్రదించి మాత్రలు వాడాలి, బరువు తగ్గుటకు తేలికపాటి వ్యాయామాలు చేయాలి, వైద్యుని సలహాతో ఇన్సులిన్ ఇంజక్షన్లు వాడాలి, రక్త పరీక్షలు తినకముందు తిన్న తర్వాత చక్కెర శాతం మరియు హెచ్బీఏ1సీ టెస్ట్, జీవనశైలి మార్చుకోవాలి, ధూమపానం మద్యపానానికి దూరంగా ఉండాలి, వీటి వలన ఈ మధుమేహ రోగుల పరిస్థితి మరింత దిగజారింది, బాగా పండిన మామిడి, సీతాఫలం, సపోటా పండ్లు తినరాదు, చక్కెర స్థాయిని కచ్చితంగా నియంత్రణలో పెట్టుకోవాలి, మేక మాంసం గుడ్డులో పచ్చసొన తినరాదు. పై విధంగా ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ జిల్లా - ప్రజా వైద్యులు డాక్టర్ సురేష్ బాబు సమాజ సేవలో భాగంగా అవగాహన తెలిపారు.




## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం - 10 అక్టోబర్

మానసిక ఆరోగ్యం కోసం మానసిక నిపుణులు తెలియ చేస్తున్న


10 సూత్రాలు:

1. ప్రకృతితో సన్నిహితంగా ఉండండి. ఆహ్లాదం కలిగించే ప్రదేశాలకు వెళ్తూ ఉండండి.
2. మీ భావోద్వేగాలను మీరే అర్థం చేసుకుంటూ, దేని వలన భావోద్వేగాలకు గురి అవుతున్నారో వాటికి దూరంగా ఉండండి.
3. మనతో మనమే దయతో మాట్లాడుకోవాలి.
4. నమ్మకమైన వారితో చర్చించండి.
5.. మీ బంధు మిత్రులతో మంచి సంబంధాలు నెలకొల్పుకోండి
6. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.
7. కంటి నిండా నిద్ర పోండి.
8. ఇష్టమైన అలవాట్లను పెంపొందించుకొండి.
9. దురలవాట్లకు దూరంగా ఉండండి.
10. సేవా మార్గం: ఇతరులకు చిన్న సహాయం చేసినా ఆత్మ సంతృప్తి పెరుగుతుంది. దానివలన మానసిక ఒత్తిడి తగ్గుతుంది.

అనంత ప్రసాద్ డొంకాడ ,హైదరాబాద్




## గుండెనొప్పి వచ్చినప్పుడు...ఒంటరి గా ఉంటే ????



గుండెనొప్పి వచ్చినప్పుడు" ఒకవేళ మనం ఒంటరిగా వున్నప్పుడు మనకు మనం చేసుకునే ప్రథమ చికిత్స గురించి Dr. గీతా క్రిష్ణస్వామి గారు రాసిన ఈ క్రింది విషయం, ఓ రెండు నిమిషాలు కేటాయించి చదవటం మనకు చాలా మంచిది !

అప్పుడు రాత్రి 7/45 అయింది , ఆరోజు ఎక్కువ పని భారంతో ఆఫీస్ నుంచి బాగా అలసిపోయి తిరిగి వస్తున్నాం,ఎంతో నిస్సత్తువగా,చిరాకుగా కూడా వుంది ! ఇంతలో అకస్మాత్తుగా గుండెలో ఎదో గట్టిగా పట్టేసినట్లు తీవ్రంగా నొప్పి మొదలయింది ,ఆ నొప్పి అలా భుజాలవరకు,ఇంకా పైకి దవడల వైపు కూడా ప్రాకుతోంది ! అప్పటికి ఇంకా ఇల్లు చేరలేదు,హాస్పిటల్ కు చేరుకోవటానికి దూరం కనీసం 5 కిలోమీటర్లు వుంది కానీ అతి త్వరలో అక్కడకు చేరుకోగలమా అన్న సందేహంతో మరింత కంగారు కూడా మొదలయ్యింది !

ఇలాంటి క్లిష్ట సమయంలో హాస్పిటల్ చికిత్స అందే లోపల ఒకరికి ఒకరు, వెంటనే ఇచ్చే CPR చికిత్స గురించి తెలిసినా, ఎవరికి వారే చికిత్స చేసుకునే విధానం తెలియక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు, మరేం చేయాలి ?

ఇటువంటి సంకట పరిస్థితిలో హాస్పిటల్ చికిత్స అందే లోపల మన ప్రాణాలను మనమే ఎలా కాపాడుకోవచ్చో Dr గీతా క్రిష్ణ స్వామి గారు చెప్పిన సలహా చాలా అద్భుతం ! అది చాలా సులభం అని కూడా మీకు తెలుస్తుంది ఈ క్రిందిది చదివిన తరువాత !

ఆ క్లిష్టమైన ఘడియలలో గుండె కొట్టుకోవటంలో లయ తప్పుతోందని మనకు అర్థం అవుతున్న సమయంలో, దగ్గరలో ఎటువంటి సహాయం అందే మార్గం లేనప్పుడు, ఇక స్పృహ కోల్పోతామేమో సమయానికి........ మనకు ఇంకా ఓ పది సెకండ్ల సమయం మాత్రం మన చేతిలో వుంది, మనం పూర్తిగా స్పృహ కోల్పోవటానికి ! ఈలోగా ??

అలాంటి ఆ పది సెకండ్ల అమూల్యమైన సమయంలో మనం చేయవలసినది ఒక్క *దగ్గటం మాత్రమే . ఆశ్చర్యంగా వుంది కదూ ! ఆ దగ్గు రిపీట్ చేస్తుండటమే ! అది ఎలా అంటే, దగ్గే ముందు ఊపిరి బాగా పీల్చుకుంటూ దగ్గుతుం డాలి, ఒకసారి ఊపిరి పీల్చుకుని

దగ్గటానికి రెండు సెకండ్ల చొప్పున కేటాయిస్తూ,బాగా లోతునుంచి, ఒకవేళ కఫం వున్నట్లయితే,అది బయటకు వచ్చేటట్లు ఎలా దగ్గుతామో అంత ఉధృతంగా, ఆగకుండా మనకు ఏదైనా సహాయం అందే వరకూ దగ్గుతూనే వుండాలి అలా ! ఈలోగా గుండెలో సరి అయిన మార్పు వచ్చి మాములుగా కొట్టుకోవటం కూడా మనకు స్పష్టంగా తెలుస్తుంది !

ఈ దగ్గటం మనకు ఎంతలా సహాయ పడుతుందంటే , మనం గట్టిగా ఊపిరి పీల్చి నప్పుడు, మన ఊపిరి తిత్తులు, ప్రాణ వాయువుతో ( ఆక్సిజన్) పూర్తిగా నిండి, గుండె మీద వొత్తిడి తెచ్చిపెడుతుంది,ఆ వొత్తిడి వల్ల గుండెలో వున్న రక్త నాళాలు స్పందించి, మరల సరిఅయిన రీతిలో రక్త ప్రసరణ జరిగి, గుండె కొట్టుకోవటంలో లయ మరల యధాస్థితికి చేరు కోవటానికి తోడ్పడుతుంది ! అంటే చికిత్స అందే లోపల మనకు మనమే ప్రథమ చికిత్స చేసుకుంటు ఇలా ప్రాణాలను నిలుపు కుంటున్నామన్న మాట !

ఇటువంటి ఉపయోగకరమైన సమాచారం మనం ఎంత మందికి పంపిస్తే అందులో కొంత మందికైనా ఇది ఉపయోగ పడి వారి ప్రాణాలు నిలిపిన వారి మౌతాం !

హృద్రోగ నిపుణులు కూడా అదే చెబుతున్నారు

*-సేకరణ --జె.వి.చంద్రబాబు*

# భూగ్రహాన్ని కాపాడుదాం

## 'ఎలిఫంట్స్ వి కేర్'



పురాతన కాలం నుండి మానవులు మరియు జంతువులు సహజీవనం చేస్తున్నారు, వివిధ విశ్వాసా వ్యవస్థలలో కూడా జంతువులను గౌరవిస్తారు. క్రమంగా మానవ జనాభా విస్ఫోటనం చెందింది, మానవ-జంతు సంఘర్షణలు తలెత్తాయి. భారతదేశంలో ఏనుగు (గణేశుడు), పాము (నాగ్), కోతి (హనుమాన్) వంటి చాలా జంతువులను ఇప్పటికీ పూజిస్తారు.

వన్యప్రాణుల కోసం మన మద్దతును ప్రతిజ్ఞ చేయాల్సిన సమయం ఆసన్నమైంది, అది లేకుండా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 03 న జరుపుకుంటారు, ఈ రోజు మనం దత్తత తీసుకోవడానికి, కనీసం ఏదో ఒక రూపంలో వారికి మద్దతు ఇవ్వడానికి ఎందుకు కలిసి రాకూడదు?


వన్యప్రాణుల సిరీస్‌లో మొదటిది, మన పూజ్యమైన మరియు పూజ్యమైన గణేశుడు (ఏనుగు) గురించి తెలుసుకుందాం. ప్రపంచవ్యాప్తంగా మూడు ప్రధాన రకాల ఏనుగులు ఉన్నాయి - ఆసియా, ఆఫ్రికన్ సవన్నా మరియు ఆఫ్రికన్ ఫారెస్ట్. ఏనుగులు అతిపెద్ద సజీవ జంతువులు, మరియు అవి శాకాహారులు, ఇవి రోజుకు దాదాపు 19 గంటలు ఆహారం కోసం గడుపుతాయి. ఈ అద్భుతమైన జంతు జాతి భావోద్వేగాలు మరియు భావాలతో అత్యంత తెలివైనవి. ఇవి పరస్పర రక్షణ కోసం మందలుగా కదులుతూ, ఒక సామాజిక వ్యవస్థను పాటిస్తాయి. బోట్స్వానాలో అత్యధిక సంఖ్యలో ఏనుగులు ఉన్నప్పటికీ, భారతదేశం కూడా దాదాపుగా ముప్పై వేల ఏనుగులు నివసిస్తున్నాయి. అడవుల్లోకి అక్రమంగా చొరబడడం, అభయారణ్యం గుండా రోడ్లు నిర్మించడం వల్ల అవి ఆవాసాలు కోల్పోతున్నాయి. భారతదేశంలో కొంతకాలంగా వేటాడటం తగ్గినప్పటికీ, కొన్ని షరతులతో వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం ఏనుగులను పెంపుడు జంతువులుగా ఉంచడానికి ఇప్పటికీ అనుమతి ఉంది. చాలా సందర్భాలలో అవి మోతాదుకు మించి పని, తక్కువ ఆహారం మరియు అనారోగ్యంతో ఉంటున్నాయి. అటవీ శాఖ, వైల్డ్‌లైఫ్ SOS ఇండియా వంటి సంస్థలు ఏనుగుల సమాచారం సేకరిస్తూ, అత్యవసర రక్షణ కలిపిస్తూ, వాటిని సంరక్షిస్తున్నారు. మన చిన్ని 'గణేషుల'ని చూసుకునే వారి




నుండి ఉదారమైన సహకారం వారి ఆరోగ్య సంరక్షణ మరియు రోజువారీ అవసరాలకు చాలా దూరంగా ఉంటుంది. మీరు నిజంగా ఏనుగుల పట్ల శ్రద్ధ వహిస్తే, వాటికి సహాయం చేద్దాం! శ్రద్ధ వహించే వారు, మీరందరూ దానిని పెంపుడు జంతువుగా ఉంచడం విపరీతమైనది. వన్యప్రాణులను ఆదుకుంటామని మరియు అంతరించిపోతున్న ఈ జాతులను కాపాడతామని ప్రతిజ్ఞ చేయండి. వెబ్‌సైట్‌ను సందర్శించండి - https://wildlifesos.org/

*- ఎలిఫెంట్ అనాథాశ్రమానికి కాలానుగుణంగా సహకరిస్తున్న మా SK కుటుంబం నుండి*

## 'పెద్దవైనా చిన్నవైనా - అన్నిటినీ ప్రేమించండి'- జంతు దినోత్సవం 2023 థీమ్




ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం 2023

'పెద్దవైనా చిన్నదైనా అన్నిటినీ ప్రేమించండి'

నేను జంతు ప్రేమికుడిని అయినందున, 6 సంవత్సరాల వయస్సులో 'జంతువుల' గురించి గమనించడం మరియు చదవడం ప్రారంభించాను, జంతువులను ప్రేమించేలా పిల్లలను ప్రోత్సహించడం ఎంత ముఖ్యమో నాకు తెలుసు. పెంపుడు జంతువును జాగ్రత్తగా చూసుకోవడం, పుస్తకాలు చదవడం లేదా చిన్నప్పటి నుండి జంతువులను చూడటం ఆనందించండి. 'జంతువుల' పట్ల మక్కువతో పెరిగే మరియు ప్రకృతికి దగ్గరగా ఉండటాన్ని నిజంగా మెచ్చుకునే పిల్లవాడు మెరుగైన ప్రపంచానికి దోహదపడతాడని నేను గట్టిగా నమ్ముతున్నాను.

నా అభిప్రాయం ప్రకారం, ప్రభావం ప్రకృతి లేదా జంతు సంక్షేమం యొక్క పరిరక్షణకు మించినది మరియు సానుభూతి, శ్రద్ధ, సహనం, సహాయం మరియు మనలో ప్రతి ఒక్కరూ ఇతరులపై లేదా ఒకరి చర్య మరొకరిపై కలిగి ఉన్న సంక్లిష్టమైన ఆధారపడటం మరియు సమతుల్యత యొక్క లోతైన అవగాహనకు విస్తరిస్తుంది..

నేను ఇంతవరకు పేర్కొన్నవన్నీ ఉన్నప్పటికీ, సరదాగా ఉండే పిల్లల చుట్టూ ఉల్లాసభరితమైన జంతు సహచరుల చిత్రం లేదా ప్రయాణంలో స్వేచ్ఛా శ్రేణి జంతువులను చూడటానికి ఉత్సాహంగా ఉంది - ఇది చూడవలసిన విలువైన క్షణం. మన పిల్లలు స్మార్ట్‌ఫోన్‌ల కంటే సాధారణంగా ప్రకృతిపై మరియు ముఖ్యంగా జంతువులపై ఎక్కువ సమయం గడపాలని నేను కోరుకుంటున్నాను!



ప్రపంచ జంతు దినోత్సవం సందర్భంగా, ప్రతి బిడ్డకు జంతువుల పట్ల సహజమైన ఆసక్తిని ప్రోత్సహించాలని మరియు మ్యాజిక్‌ను చూడాలని నేను ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను!

జంతువులను రక్షించండి మరియు ప్రపంచాన్ని రక్షించండి!

*- బాలాజీ ఆదివిష్ణు*

# మన సంపదలు

## తాలంపు లేని పులుసు "సతపోడియాంబిలా"

అంబిలా చేసేటప్పుడు కుండను వాడేవారు. ఇప్పటి కి కొత్తకుండ వదిన గారు తెచ్చాను అని నిన్న చెప్పారు.

కొయ్ సాగ్, కుమ్మడు, కోజీల, కంద, ముఖ్యంగాగా వుండాలి. "శాగ్ నా దీలే స్వాథ్ అసును" అని అమ్మ అనే వారు. సత పొడియా అంబిలా అంటే... 7 రకాల కాయ గూరలు, ఆకు కూరలు వుండాలి. బచ్చలి కూర తప్పక వుండాలి. మొత్తం కలిపి 7 రకాలు. అంతకు మించి ఇంకా ఎన్నైనా వేసి కోవచ్చు. దానితో వట "కాలి" తప్పక చెయ్యాలి. పిండి తో వరి పిండి తో, వాట కాలి. పాలారిది, పప్పారిది, నీల్లారిది తో... సతపోడియ అంబెలా సరి జోడీ.

బెల్లం తో తప్పక చెయ్యాలి. పులుసు మరిగినది అంతే కానీ పోపు వెయ్యరు. నూనె తగలనివ్వరు. దించే ముందు నెయ్యి చుక్క.వేస్తారు. నెయ్యి తో తులసి ముంచనిదే అది నివేదన కాదు గనుక.



యేడు రకాల కూరగాయలు ఒక్కసారి మనం ఆకు కూరలతో సహా భుజిస్తున్నం. గనుక ఇన్ని రకాల విటమిన్లు వెళతాయి. ముఖ్యంగా ఎటువంటి పోపులు, నూనెలు, మసాలాలు లేని వంట, కొయ్యని కూరగాయలు ఆరోగ్య సూత్రాల్లో ముఖ్యం.

అందుకని కలగూర పులుసు. కోరిన కోతా లో సతపోడియ అంబిలా, వట కాలి... కాంబినేషన్ భలే బాగుంటుంది. ఇంకా అన్నం, పప్పు, కక్కరాలు, బూరెలు, గారెలు ఇంకా మీ ఇష్టం.

తరువాత వంట ఇంట్లో ఒక మూల పాలు నెయ్యి తో నేల అలికి పిండి ముగ్గు పెట్టీ.. కంద మొక్కలు తల్లి, పిల్లలా ఎంచి, పోలేరు తల్లి గా పసుపు కుకుమ పెట్టీ, చలిమిడి, వడపప్పు, తాంబూలం, కొత్త చీర జాకెట్టు పెట్టీ, దీపం వెలిగిస్తాం. ఇన్ని పిండి వంటలు ఎన్ని రకాల వతకాలీలు వెతకాలి కుండలకు పసుపు కొమ్ము తప్పక కట్టాలి.

ఒక దారానికి గారెలు, బూరెలు గుచ్చి ద్వారబంధానికి తల్లి దండ్రి అటు ఇటు పట్టుకొని నిలబడితే ద్వారానికి ఇటు నుండి అటు, అటు నుండి ఇటు దాటుతూ పిల్లలు గారెలు బూరెలు తెంపు కోవాలి. సరదాగా వుంటుంది. ఆడపిల్లలు గారెలు, మోగ పిల్లలు బూరెలు తెంపుకోండని అమ్మ నాన్న అనే వారు. చాలా సరదా. పోలేరు తల్లి మహాలయ అమ్మ వాస్య దుర్గమ్మకు మూడో నేత్రం దిద్దే రోజు ఈ రోజు. మా ఇలవేల్పు దుర్గ గనుక తప్పక మేము చేసేవాళ్ళం.

మా పెద్దక్క వాళ్ళింట్లో జోగులుండేవాళ్లు. "జోగు" అంటే ఇంటింటికీ వెళ్లి బియ్యేం అడుక్కోడం. జూలై లో వారు పూసే బియ్యేం తెచ్చి నాన పెట్టీ, దంచి పిండి చేసి తరువాత వతకాలి వండేవారు.

ఇది చిన్న పిల్లల కోసం ఆయువు ఆరోగ్యం కోసం చేసే పండుగ. అపృత్సరిని పూజ అని కూడా అంటారు. ఆపదలు రాకుండా కాపాడుతుంది. అందరికి, చాకలికి వుపారం తీసిన అన్నం పిండి వంటలు ఇచ్చేవాల్లం. ఆవులకి వతకాలి, అంబిల పెట్టాలి.

తరువాత భమ్మోనో పొత్తో వెయ్యాలి. భమ్మునోకు డక్కి కోరి పిత్ర దేవతా భూజన్ దేతే.. దిన్. భమ్మునో పొత్తో ఇస్తారు. ఈ మాసం పిత్ర దేవతలు పూజా మాసం గనుక పిత్రు దేవతలు ప్రీతి కొరకు ఈ మాసం అంతా చేసే దానం, ధర్మం వారి కే చెందు తుంది. అందుకని దీనినే దర్పణం అంటారు.

*- రమా సత్య దేవి, కలకత్తా*

## తత్త్వములు



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

అన్ని జీవులలో నివసించే అనుభవజ్ఞుడు పరమాత్మ అని మరియు అతను మాత్రమే ఉన్నాడని మనకు తెలుసు, మిగిలిన ప్రతీదీ మాయ. అతను నిరాకారుడు, పేరులేనివాడు, స్థలం లేని వాడు. ఇంకా కొంతమంది యోగ అభ్యాసకులు అతను భృమధ్యములో లేదా 'కేవ్ ఆఫ్ బ్రహ్మన్" లో నివసించి ఉంటాడని సౌలభ్యం కోసం భావిస్తారు. వేరే పదాల్లో చెప్పలంటే అనుభవజ్ఞుడు అన్నింటా వ్యాపించి, గమనిస్తూ ఉంటాడు. అయితే జీవి కోసం అతను మాయని సృష్టించాడు. మాయ తత్త్వ రూపంలో సృష్టించబడింది. తత్త్వాలు ఒక శ్రేణిలో ఉన్నాయి, వీటిలో అన్నిటికన్నా పైన శివునిగా ఉంటుంది. జీవుడు సాధారణంగా శివుడిని చూడలేడు మరియు అతను శివుడని తెలుసుకోలేడు తత్త్వాలు మాయను సృష్టిస్తాయి. కాశ్మీర్ శైవమతం ప్రకారం 36 తత్త్వాలు ఉన్నాయి (సాధారణ హిందూ మతం 25 తత్త్వాలను పరిగణిస్తుంది). స్థూల స్థాయిలో, వాస్తవికత పంచభూతాలచే కప్పివేయబడి ఉంది - పృధ్వి, జలము, తేజస్సు, వాయువు, మరియు ఆకాశము. వీటి ద్వారా భౌతిక ప్రపంచం గమనించబడుతుంది, నిజానికి భౌతిక ప్రపంచం అవాస్తవం.

తరువాత జ్ఞానేంద్రియాలు (5) మరియు కర్మేంద్రియాలు (5) ఉన్నాయి. జీవుడి యొక్క ఉద్దేశ్యం ఎల్లప్పుడూ దృష్టిని శివుని వైపు ఉంచడం మరియు శివుని దర్శనములో ఉండడము. అయితే ఇంద్రియాలు (జ్ఞానేంద్రియాలు మరియు కర్మేంద్రియాలతో పాటు) పంచభూతాలతో (అవాస్తవ ప్రపంచం) అనుభవాలను సృష్టిస్తుంది మరియు, జీవి ఈ ఇంద్రియ (ఆనందం) అనుభవాలను ఎక్కువగా కోరుకునేలా చేస్తుంది. గంధ, రస, రూప, స్పర్శ, శబ్ద అనే పంచతన్మాత్ర (5) కూడా ఉన్నాయి. ఈ తత్త్వాలు అనుభవానికి మధ్యవర్తులు. వీటికి జోడిస్తూ అంతఃకరణాలు మాయ యొక్క మరొక ముసుగుని సృష్టిస్థాయి. మనస్సు, అహంకారము మరియు బుద్ధి రూపంలో ఉన్న అంతఃకరణాలు జీవాన్ని ప్రాపంచిక విషయాల ఆలోచనలలో నిమగ్నం చేస్తుంటాయి. దీని పైన ప్రకృతి తత్త్వము ఉంటుంది. ఈ 24 తత్త్వాలను అశుద్ధ (అశుద్ధ) తత్త్వాలు అంటారు.

వీటి పైన శుద్ధ-అశుద్ధ తత్త్వాలు అని పిలువబడే 7 తత్త్వాలు ఉన్నాయి, అవి, మాయ తత్త్వం, కాలము (time), కల (power), విద్యా (knowledge), రాగం (desire), నియతి (causuality), మరియు పురుష తత్త్వం. సూక్ష్మమైన ఈ తత్త్వాలు కింది స్థాయి తత్త్వాలను నియంత్రిస్తాయి. ఉదాహరణకు (కాజువాలిటీ) కారణం మరియు ప్రభావాన్ని విశ్వసించడం అనే విషయము తనే కర్త అని నమ్మేలా చేస్తుంది. ఇది జీవునికి కర్తృత్వ భావాన్ని అంటగడుతుంది. ప్రావీణ్యుడు ఊర్ధ్వ లోకాల సంకల్పము ద్వారా విషయాలు జరుగుతాయని, మరియు సర్వోన్నతమైనద పరమాత్మ అన్ని కారణాలకు మూలం అని తెలుసుకొని ఉంటాడు. అదే విధంగా సమయ భావన కూడా ఒక తత్త్వమే, మరియు అది జీవుడిని పరిమిత వాస్తవికతలో ఉంచి అవాస్తవానికి దారి తీస్తుంది.

వీటి పైన 5 శుద్ధ తత్త్వాలు ఉన్నాయి. వాటిలో అత్యల్పమైనది శుద్ధవిద్య తత్త్వం, ఇది స్వీయ (అహం) మరియు వస్తువిచారణ (ఇదం) లను సమతుల్యం చేస్తుంది. సదాశివ తత్త్వం నేను (అహం) అనే భావనకు మూలముగా ఉంటుంది మరియు ఈశ్వర తత్త్వము వస్తువిచారణని వెలుబరచడానికి బాధ్యత వహిస్తుంది. వాటి పైన శివతత్త్వం మరియు శక్తి తత్త్వం ఉన్నాయి. శివుడు సర్వవ్యాపకుడు అయిన చైతన్యం మరియు శక్తి అనేది ఆ చైతన్యము యొక్క లేదా కాంతి యొక్క స్పృహ. తత్త్వాల జ్ఞానం సాధకులకు ఉన్నతమైన వాస్తవికతకు ఆరోహణ మార్గాన్ని అందిస్తుంది. ఒక వ్యక్తి అంతర్గతంగా ఆలోచించి, మాయ నాటకము ఎలా ఆడుతుందో అర్థం చేసుకోవాలి మరియు స్వచ్ఛమైన (శుద్ధ) తత్త్వాలను అర్థం చేసుకోవాలి. సాధకుడు ఎల్లప్పుడూ అన్నిటికి మూలము అయిన ఆత్మపైనే తన దృష్టి సారించాలి.

# మీ మాట!

"మీ మాట" అనేది పాఠకులు వారి అభిప్రాయాలు, సూచనలు మరియు అటు మన సమాజం నుండి గానీ ఇటు లేఖ నుండి గానీ వారి ఆకాంక్షలను వ్యక్తీకరించడానికి ఒక పేజీ.

మీ ఉత్తరము మీకు వీలుని బట్టి ఆంగ్లం, తెలుగు లేదా రెండింటిలోనూ ఉండవచ్చు. మీరు మీ ఉత్తరాన్ని ఈమెయిల్‌కి lekha@skiv. online లేదా WhatsApp 8712715448 లేదా 8074800939 పంపవచ్చు.

## వర్క్ షాప్ కవరేజ్ అందంగా ఉంది

రెసిన్ ఆర్ట్ లో వర్క్ షాప్ కవరేజ్ చాలా అందంగా ఉంది!

కలర్స్, ఫాంట్ చాలా బాగున్నాయి.

కల్పించిన అవకాశం మరియు ప్రోత్సాహానికి చాలా ధన్యవాదాలు.

*- అజిత్ సాయి కృష్ణ, హైదరాబాద్*

## "లేఖపై అవగాహన"

ఈనెల లేఖ బావుంది.

అందరికి అర్థమయ్యేరీతిలో లేఖపై అవగాహన లో చెప్పిన విషయం ప్రతిఒక్కరు అర్థం చేసుకుంటా రని ఆశిస్తున్నాను.

మీ అందరి కృషికి అభినందనలు తెలియచేస్తూన్నాను.

*- గౌరీప్రసాద్ కరకవలస, గాజువాక*

## సాంకేతిక విప్లవ లేఖ

బలం ఉందనో, బలగం ఉందనో, సంపద ఉందనో, సత్తా ఉందనో, పదవి ఉందనో, పలుకుబడి ఉందనో... అనే కాకుండా, నేటి సామాజిక వ్యవస్థలో బాగా వెనుకబడి ఉన్న మనం, ఎవరిదో ఒక చేయి పట్టుకుని ముందుకు వెళ్లాలని సంకల్ప బలంతో, ముందుకు కదులుతున్న మన సామాజిక వర్గం, నేడు మనకు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని, ముందుకు పోతున్న మన సాంకేతిక విప్లవ శిష్టకరణ డిజిటల్ లేఖ...

ప్రచురణకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు. ఎంతో చక్కని ఈ లేఖ, చిక్కని సమాచారంతో, ప్రతి నెల మొదటి ఆదివారం మన ముందుకు ఆసీనమౌతున్న ఈ లేఖని ప్రతి ఒక్కరు చదివి, తమ తమ అభిప్రాయాలతో పాటు తమ ప్రాంతాల్లో జరిగే మన సామాజిక వర్గ కార్యక్రమాలు అందించాలని కోరుతుంది మన లేఖ.

ఎంతో శ్రమగూర్చి, మనకు అందిస్తున్న ఈ లేఖ ప్రచురణకర్తలకు మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ...

*- బలివాడ హరిబాబు, విశాఖపట్నం*

## ఇతర కమ్యూనిటీ వార్తలు

ఇతర కమ్యూనిటీ వార్తలను శిష్టకరణం లేఖలో చూడడం వెలితిగా ఉంది. మన సమాజానికే పరిమితం కావడం మంచిది.

మిగిలినవి చాలా బాగున్నాయి. టీం మొత్తానికి అభినందనలు.

*- దిలీప్ పక్కి, ఢిల్లీ*

## ఒక పత్రికను నిర్వహించడం కత్తి మీద సామే!

శిష్టకరణం లేఖ వారికి... 🙏🙏🙏

మీరు అక్టోబర్ నెల లేఖలో "లేఖ పై అవగాహన" ప్రధాన శీర్షికలో వ్రాసిన వ్యాసాన్ని చదివాను. అందులో మీరు ముందుగా రాసినట్లు త్వరలో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శిష్టకరణం ఐక్యవేదిక సభ్యులు, యావత్ శిష్టకరణం కుల సభ్యులకు శుభాకాంక్షలు శుభాభివందనములు.

ఈ వ్యాసంలో ఐక్యవేదిక వారు మన కుల కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న ఒత్తిడిలను చెప్పకుండానే నర్మగర్భంగా చెప్పారు. ఇది నిశ్శందేహం...

ప్రధాన శీర్షికల కోసం కొంతమంది, ప్రత్యేక ప్రాధాన్యత అంశాలలో వేయమని మరి కొంతమంది, మా అంశాలు రాలేదని కొంతమంది, మా అంశానికి ఎంతో ప్రాధాన్యత ఉన్న వెనుక వైపు వేశారని, మా కార్యక్రమ వివరాలు రాయలేదని కొంతమంది, ఇలా చాలా చాలా మంది సభ్యులను అడుగుతుండడం ఇటీవల పరిపాటిగా జరుగుతుందనడంలో నిస్సందేహం. ఐక్యవేదిక వారు కులం కోసం ఒక మాస పత్రికను ప్రారంభించడం దానిని, తెలుగు, ఇంగ్లీషులలో ప్రచురించి ఎక్కడ శిష్టకరణం ఉన్న చదువుకుని, ఆహా మా కులంలో ఇంతటి కార్యక్రమాలు జరుగుతున్నాయా అన్నంతగా ప్రచురిస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు.

సాధారణంగా పత్రికా రచన, జర్నలిజం, డాక్యుమెంట్ రైటింగ్, ప్రత్యేక అంశాలలో మనకున్న కలం పట్టు, జిజ్ఞాస, కిరికిరి, తల నుండి మొలకు, మొల నుండి తలకు వేసి ఇరికించి పట్టు పట్టించడంలో మనకు మనమే సాటి. ఇటువంటి అనేకానేకులైన కులంలో ఎంతోమంది మహానుభావులను గూర్చి వారి కార్యక్రమాలను గూర్చి రాయడంలో, కూర్పు వహించడం ఒక పత్రికను నిర్వహించడం అనేది నిజంగా కత్తి మీద సామే! అత్యంత ప్రజాదరణ పొందిన ఒక దినపత్రికలో పనిచేసిన సబ్ ఎడిటర్ కూడా ఇటువంటి పని చేయడానికి ఎంతో ఆలోచించాల్సిన విషయమే. చీఫ్ ఎడిటర్ స్థాయి వ్యక్తులు మాత్రమే కాస్త చేయగలుగుతారేమో. అటువంటి పనిని మీరు నిర్వర్తిస్తుండడం నిజంగా ఎంతో ధైర్యంతో కూడిన పని. హ్యాట్సాఫ్ టు యు!

సాధారణంగా మాలాంటి అప్పుడప్పుడు ఏదో వాట్సాప్ లో రెండు ముక్కలు రాసుకునే మావంటి చిన్నవారికి కూడా మనలో కొంతమంది పెద్దలు అప్పుడప్పుడు ఏదైనా వ్యాసాన్ని రాస్తే, వాళ్లని అక్కడ తిట్టనక్కర్లేదు వాళ్ల ఎక్స్ పార్టీ వాళ్ళను పొగిడితే చాలు, ఫోన్ చేసి హెచ్చరికలు జారీ చేస్తారు, ఉద్యోగాలను కూడా తీయించేస్తామని జడిపిస్తారు. ఇది మన కులంలో జాడ్యం. అదే వేరే కులం వాళ్లయితే వాళ్ల దగ్గరికి ఇబ్బంది పడుతున్నామని వచ్చే వాళ్ళను వెంటనే అక్కున చేర్చుకొని, వాళ్లకు న్యాయం చేసేందుకు, వేరే వాళ్ళ దగ్గరకు తీసుకువెళ్లయినా సహకరిస్తారు.

టీవీ సీరియల్ లో మహిళా విలన్లలా, మన కులం లో మనకు మనమే విలన్లము. ఒకరికొకరు ఎదురు పడినప్పుడు బావ బావ అనుకుంటారు, మధ్యలో ఉన్న వాళ్ళని నలిపేస్తుంటారు.

మీరు కూడా ఎక్కడ జరిగిన సంఘటనలు, మనవారికి జరిగిన సన్మాన సత్కారాలు, అందుకున్న అవార్డులు, ప్రశంసలు, సాహిత్య విశేషాలు, అక్కడక్కడ కులం పేరుతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అణువణువునా సేకరించి, ప్రచురిస్తున్నారు అనడంలో నిస్సందేహం.

*- వి.ఎస్.ఆర్.ఎన్ ప్రసాద్, సంతఉరిటి, టెక్కలి*

# ఐక్యవేదిక కాలమ్

## లేఖ సంపాదకీయ బృందం

| | | |
|---|---|---|
| ముఖ్య సంపాదకులు | : | జన్నుమహంతి చంద్రబాబు (80748 00939) |
| ముఖ్య ప్రచురణకర్త | : | ఆదివిష్ణు వందన (80560 18566) |
| ఉప సంపాదకులు | : | రవి కరకవలస (96522 33372) |
| ఉప ప్రచురణకర్త | : | దశమంతరావు శిల్ప |
| సహ సంపాదకులు | : | మంత్రి నరసింహారావు (87127 15448) |
| | | ఆవిలాల శ్రీధర్ (7075735811) |
| | | ఆర్తి పట్నాయక్ (83191 11213) |
| గౌరవ సంపాదకులు | : | సదాశివుని లక్ష్మణరావు (92477 83307) |
| వ్యవస్థాపక ప్రచురణకర్త | : | శేఖరమంత్రి నరహరినాథ్ (98814 03533) |

## అంతర్జాలంలో ఐక్యవేదిక

| | |
|---|---|
| https://skiv.online<br>https://sistakaranam.org | కో-ఆర్డినేటర్:<br>భరత్ వికాస్ ((71717 82976 |
| https://skiv.online/<br>VivahaVedika | కో-ఆర్డినేటర్:<br>నరేష్ డి (96405 67625) |
| https://www.facebook.com/<br>sistakaranam.community | కో-ఆర్డినేటర్:<br>యజ్ఞ వివేక్ (63018 56878) |